# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 19, జులై 2024 16 పేజీలు


# బ్యాంకర్లు నిబంధనలు పాటించాలి



## రైతు ఇబ్బందులు పడకుండా చూడాలి

## జిల్లాలో 35,686 రైతు కుటుంబాలకు రుణమాఫీ కింద రూ.194.64 కోట్లు జమ

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్,ప్రభాతవార్త: రైతు రుణమాఫీ అంశంలో బ్యాంకర్లు ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని పమేలా సత్పతి ఆదేశించారు. గురువారం కరీంనగర్ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో రైతు రుణమాఫీ అంశంపై బ్యాంకర్లతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు.

2లో...



# ఆషాడంలో గోరింటాకు సందడి

## మహిళా సంఘాలలో గ్రూపులుగా గోరింటాకుతో సంబరాలు

## గోరింటాకుతో అనేక ప్రయోజనాలు

16 లో..

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త: ఆషాడ మాసం వచ్చిందంటే చాలు మహిళలకు చిన్న పెద్ద తేడా లేకుండా గోరింటాకు గుర్తుకువస్తుంది.ఆషాడం గడిచేలోగా ఏదో ఒక రోజున గోరింటాకు పెట్టుకొని తీరాలంటూ పెద్దలు చెపుతూ ఉంటారు. ఎందుకంటే జ్యేష్ట మాసంలో కురవడం మొదలైన వర్షాలు ఆషాడం నాటికి ఊపందుకుంటాయి.














# బ్యాంకర్లు నిబంధనలు పాటించాలి





**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా రైతు రుణమాఫీకి సంబంధించిన అంశాలపై బ్యాంకర్లతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో 35,686 రైతు కుటుంబాలకు సంబంధించిన 37,745 బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం 194.64 కోట్లు జమ చేయనుందని తెలిపారు. రేషన్ కార్డును కేవలం రైతు కుటుంబాల గుర్తింపు కోసమే ప్రభుత్వం తీసుకుంటున్నదని చెప్పారు. రైతు కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకొని రైతు రుణమాఫీని వర్తింపజేస్తుందని పేర్కొన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా బ్యాంకర్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా బ్యాంకుల్లో రైతుల అనుమానాలను నివృత్తి చేసేందుకు ఎంక్వయిరీ కౌంటర్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రైతులతో మర్యాదగా వ్యవహరించాలని, నిర్లక్ష్యంగా సిబ్బంది సమాధానాలు ఇవ్వవద్దని సూచించారు. లేనిపోని అపోహలు సృష్టించేలా వ్యవహరించవద్దని పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రుణమాఫీపై రైతుల అనుమానాలను వృత్తి కల్పించేందుకు, సూచనలు, సలహాలు అందించేందుకు కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని తెలిపారు. ఆయా గ్రామాల్లో వ్యవసాయ అధికారులు సైతం రైతులకు అందుబాటులో ఉంటూ సూచనలు సలహాలు అందించాలని చెప్పారు. రైతుల రద్దీ ఏర్పడనున్న దృష్ట్యా బ్యాంకుల్లో తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎల్డిఎం ఆంజనేయులు, జిల్లా వ్యవసాయ అధికారి బత్తుల శ్రీనివాస్, కేడీసీసీబీ సీఈఓ సత్యనారాయణ రావు, వివిధ బ్యాంకుల మేనేజర్లు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతుల కష్టాలు దూరం





**- కాంగ్రెస్ పాలనలోనే రైతే రాజు సాధ్యం**

**- నిజామాబాద్‌లో రైతు రుణమాఫీ సంబురాలు**

**- ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే రైతుల కష్టాలు దూరమవుతాయని వేములవాడ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.గురువారం కోనరావుపేట మండలం నిజామాబాద్‌లోని రైతు వేదికలో నిర్వహించిన రైతు రుణమాఫీ సంబురాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. తెలంగాణ ప్రజలు,రైతులు కాంగ్రెస్ పార్టీ పై పెట్టుకున్న నమ్మకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి రూ.2 లక్షల రుణమాఫీ చేసి నిలబెట్టారని అన్నారు.రైతు రాజును చేయడం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. రైతుల కళ్లలో ఆనందం చూడడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. భారత దేశంలోనే ఎక్కడ లేని విధంగా రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు.ఈ రుణమాఫీ కార్యక్రమం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించడం జరుగుతుందన్నారు.జిల్లాలోని 23 వేల పైనా రైతులకు సుమారు రూ.137 కోట్లు మాఫీ కానున్నాయన్నారు.ఇతర రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందన్నారు.భూమి, పట్టాదారు పాసుపుస్తకం ఉన్న ప్రతి రైతు బ్యాంకు రుణం తీసుకుంటే కచ్చితంగా రుణమాఫీ స్పష్టం చేశారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు.రైతులకు సాగులో నూతన పద్దతులు,యంత్ర పరికరాలు వివిధ అంశాల్లో సలహాలు,సూచనలు అందించేందుకు రైతు వేదికల్లో రైతు నేస్తం పేరిట కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు.ఎరువులు,విత్తనాలుల అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్,డీఏవో భాస్కర్, తహసీల్దార్ విజయ్ ప్రకాష్‌రావు,ఎంపీడీవో శశికళ,ఏవో వెంకట్రావమ్మ,కోనరావుపేట సింగిల్‌విండో చైర్మన్ బండనర్సయ్య, కిసాన్‌మెర్చాజిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి,మాజీ సర్పంచ్ అరుణ, మండలశాఖ అధ్యక్షుడు పాషా, నాయకులు చేపూరి గంగాధర్, తాళ్లపల్లి ప్రభాకర్,వీరబోయిన తిరుపతియాదవ్, వెంకన్న,బొర్ర రవీందర్, నాగండ్ల భూమేష్, సత్యం,పెంతల శ్రీనివాస్, రుక్మిణి,బాలరాజు,నీరటి సంజీవ్, ప్రభాకర్‌రెడ్డి,రమేష్‌రెడ్డి,రైతులు, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



# మంత్రుల పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలం కొలనూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవానికి శుక్రవారం విచ్చేస్తున్న రాష్ట్ర మంత్రులు డి. శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు, ఎంపి వంశీకృష్ణ పర్యటన నేపథ్యంలో వాటి ఏర్పాట్లను గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని ప్రారంభోత్సవం జరిగే ప్రాంతాన్ని పరిశీలించి మంత్రులు వెళ్ళే మార్గంలో ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు భద్రత పరమైన ఆదేశాలు, సలహాలు, సూచనలు జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష ఇచ్చారు. అలాగే నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం జరిగే ప్రాంతంలో రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్(ఐపిఎస్) పటిష్ట బందోబస్తుతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే ట్రాఫిక్ తీరుపై పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ



కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన, ఆర్‌డివో గంగయ్య, ఏసిపి గజకృష్ణ, సిఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ జి. అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన శ్రీసాయి సచ్ఛరిత్ర పారాయణం

**కోరుట్ల, ప్రభాతవార్త :** వ్యాస (గురు) పౌర్ణమిని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీసాయిరామ ఆలయంలో ఈ నెల 18నుండి 25వరకు నిర్వహించే సామూహిక శ్రీ సాయి సచ్ఛరిత్ర పారాయణం గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆలయంలో గణపతిపూజ, పుణ్యాహవచనం, గోపూజ, రక్షాబంధనం, నవగ్రహ మంటపారాధన, అనఘాష్టమీ వ్రతం, బ్రహ్మ కలశస్థాపన, చతుషష్ఠి 64కలశ స్థాపన, దత్తాత్రేయ స్వామి మూల మంత్రం, సాయినాథుని హోమం చేపట్టారు. ఈ వేడుకల్లో కోరుట్ల ఎమెమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీసాయి సచ్ఛరిత్ర గ్రంథ వితరణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు చేతులమీదుగా సాయినాథుని పంచామృత, ఫల రసాల అభిషేకం చేపట్టి, అన్నదానం ప్రారంభించారు. సుమారు 80మంది భక్తులు శ్రీ సాయినాథుని సచ్ఛరిత్ర పారాయణంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి కాంతారెడ్డి, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి రైతులకు రుణమాఫీ అందేలా పకడ్బందీ చర్యలు

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**-వ్యవసాయ సహకార సంఘాల ద్వారా జరిగే రుణమాఫీ వివరాలు అందించాలి**

**- రైతు రుణమాఫీపై బ్యాంకర్లు సంబంధిత అధికారులతో కలెక్టర్ రివ్యూ**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ పథకం జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు అందేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం జిల్లా సమీకృత కార్యాలయంలో రైతు రుణమాఫీపై బ్యాంకర్లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అదేశాల ప్రకారం మొదటి విడత కింద జిల్లాలో లక్ష రుపాయలలోపు రుణం తీసుకున్న 23986 మంది రైతుల రుణాల సొమ్మును ప్రభుత్వం జమ చేస్తుందని అన్నారు.రైతు రుణమాఫీ సొమ్ము చేరేలా బ్యాంకులు, వ్యవసాయ అధికారుల సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు.మొదటి దశలో జరుగుతున్న రుణమాఫీ లబ్ధిదారుల జాబిత పూర్తి స్థాయి లబ్ధిదారుల జాబితతో లీడ్ బ్యాంక్ మేనేజర్ బ్యాంకు వారిగా రీకన్సైల్ చేయాలని అన్నారు.లీడ్ బ్యాంక్ మేనేజర్ పూర్తి స్థాయిలో బ్యాంకులు సమాచారం అందజేయాలని పేర్కొన్నారు. ప్రతి మండల కేంద్రంలో బ్యాంకర్లు వ్యవసాయ అధికారులతో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. వ్యవసాయ సహకార సంఘాల బ్యాంకుల ద్వారా రైతులు చేసిన రుణాలను సైతం ప్రభుత్వం మాఫీ



చేస్తుందని అన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ సొమ్ము వినియోగంపై ఫెయిల్డ్ ట్రాన్సాక్షన్ వివరాలు ప్రతి రోజు రిపోర్టును అందజేయాలని అధికారులకు సూచించారు.గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి రుణమాఫీ సంబంధిత వచ్చే ఫిర్యాదులను 30 రోజుల్లో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఎల్‌డిఎం మల్లికార్జున్, డిఏఓ భాస్కర్, యబిఐఏజిఎం సురేష్, ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ రామచంద్రం యూనియన్ బ్యాంక్ మేనేజర్ ప్రేమ్ కుమార్, కేడిసిసిజిఎం రోహిణి, టిజిఎంఅర్‌ఓ రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

**ఫిక్స్‌డ్ వేతనం 18 వేలు నిర్ణయించాలి**

**సిఐటీయు జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన డిమాండ్**

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంకు వెళ్లకుండా ఆశాలను అడ్డుకున్న పోలీసులు**

*జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :*

ఆశా వర్కర్లకు పనిభారం తగ్గించి జాబ్‌చార్ట్ ఇవ్వాలని సిఐటీయు జగిత్యాల జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటీయు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ఎదుట ఆశా కార్యకర్తల 23 రకాల డిమాండ్లను నెరవేర్చాలని నిరసనలో భాగంగా జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి సిఐటీయు నేత సులోచన నేతృత్వంలో ఆశ వర్కర్ల జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు ఆత్మకూరి లత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన ఆశాలను అక్కడికి వెళ్లి నిరసన తెలుపకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యేకార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇవ్వకుండా వెళ్లేది లేదని ఆశాలు పట్టుబట్టడంతో జగిత్యాల టౌన్ సిఐ వేణుగోపాల్ పోలీస్‌సిబ్బంది కలుగజేసుకొని కార్యాలయానికి కొంత దూరంలో తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే పిఏకు ఇప్పించారు. ఈ సందర్భంగా సులోచన మాట్లాడుతూ గ్రామాల్లో ఆశాలతోనే ప్రభుత్వం అన్నిరకాల సర్వేలు చేయిస్తూ సరైన జీతాలు చెల్లించడం లేదని విమర్శించారు. చనిపోయిన ఆశాలకు 50 వేలు చెల్లించాలని అన్నారు. ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఆత్మకూరి లత మాట్లాడుతూ మాపై పనిభారం మోపి ఫిక్స్‌డ్ వేతనం చెల్లించడం లేదని పేర్కొన్నారు. 18 వేల ఫిక్స్‌డ్ వేతనం చెల్లించి పనిభారం తగ్గించాలన్నారు. 23 రకాల డిమాండ్లను నెరవేర్చాలని లేకుంటే ఉద్యమానికి వెనుకడుగు వేసేది లేదన్నారు. ఆదివారంతో పాటు పండుగలకు సెలవులు లేవని ఆశా వర్కర్ల పరిస్థితి దయనీయంగా ఉందని వెంటనే హామీలను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాయికంటి దివ్య, జీవలక్ష్మి, ల ావణ్య, వసంత, భాగ్యలక్ష్మి, జయ, ప్రేమలత, మంజుల, సంధ్య, రూప తదితరులు పాల్గొన్నారు.



# రుణమాఫీ వేళ ఆనందంలో రైతులు

*గొల్లపల్లి, ప్రభాతవార్త :*

ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించడంతో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిశాంత్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తాం అన్న మాటకు కట్టుబడి మొదటి విడత లక్ష రూపాయలు వరకు రుణం ఉన్న రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గొల్లపల్లిలో అంబేద్కర్‌చౌరస్తా నుండి రైతు వేదిక వరకు బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ల చిత్రపటాలకు పాలాభిషేకాలు చేసి బాణసంచా కాల్చి రైతులతో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రాంరెడ్డి, ఎఇవో అశ్విని, కాంగ్రెస్ నాయకులు భీమ సంతోష్, చిర్ర గంగాధర్, నెరెళ్ల మహేష్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# రెండవ ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలి

**ఉద్యోగ భద్రత కల్పించి మాకు న్యాయం చేయాలి**

**వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి సెకండ్ ఏఎన్‌ఎంల సంఘం**

**జిల్లా అధ్యక్షురాలు మధురిమ విజ్ఞప్తి**

*జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :*

తెలంగాణ వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఎన్‌హెచ్‌ఎంలో గల 17 ఏళ్లుగా పనిచేస్తున్న 5600 మంది సెకండ్ ఏఎన్‌ఎంలను గత ప్రభుత్వం పట్టించుకోలేదని మీరైనా మాకు న్యాయం చేసి మా ఉద్యోగాలను క్రమబద్దీకరించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను సెకండ్ ఏఎన్‌ఎంల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు గాండ్ల మధురిమ కోరారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం రెగ్యులర్ చేయకుండా అన్యాయం చేసిందని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాలని గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను మధురిమ ఏఎన్‌ఎంలతో కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి మంత్రి సానుకూలంగా స్పందించారని మధురిమ తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో పార్వతి, జ్యోతి, శైలజారాణి, అరుణ, ప్రియాంక, సుజాత, పద్మ, తన్వీర్, సత్యవతి, శ్యామల, సుజాత, ప్రవీణ్ తదితరులున్నారు.



# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఉపవైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ శ్రీనివాస్**

*కొడిమ్యాల, ప్రభాతవార్త :*

కొడిమ్యాల మండలంలోని తురక కాశీనగర్ గ్రామాన్ని జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది సర్వే చేస్తున్న ప్రాంతాన్ని పరిశీలించి ప్రజలతో మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వర్షాకాలంలో వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల జలుబు, జ్వరం, దగ్గు వంటి వ్యాధులు సంక్రమించే అవకాశం ఎక్కువగా ఉంటుందని, దోమల వలన డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వ్యాధులు వస్తాయని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిల్వ ఉంచకూడదని అందరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారితోపాటు మండల వైద్యాధికారి డాక్టర్ పరమేశ్వరి, డిపివో స్వామి, సిహెచ్‌వో రాజశేఖర్, ఎమ్‌ఓటి సత్యనారాయణ, హెల్త్ సూపర్వైజర్ అలివేలు, ఎంఎల్‌హెచ్‌పి ఉదయ్, హెల్త్ అసిస్టెంట్స్ విష్ణువర్ధన్, సుదర్శన్, ఏఎన్‌ఎంలు రజిత, లక్ష్మికాంత, పంచాయతీ సెక్రెటరీ జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన గాజుల పరశురాములు (43) అనే వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రామగుండం ప్రభుత్వ రైల్వే హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి తెలిపిన



వివరాల ప్రకారం.... మృతుడు గాజుల పరశురాములు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఎన్ని మందులు వాడినా ఆరోగ్యం కుదుటపడకపోవడంతో తీవ్ర మనస్థాపం చెంది గురువారం ఉదయం జమ్మికుంట రైల్వే స్టేషన్ కి కొంత దూరంలో గూడ్స్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతుడి గతంలో జమ్మికుంటలో ఇంటర్నెట్ సెంటర్ నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఇంటర్నెట్ సెంటర్ అమ్ముకొని వైద్యం చేయించుకున్నట్లు వారు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని భార్య అనూష ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామగుండం ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ ఘాతంతో రెండు పాడి గేదెలు మృతి

*ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:*

మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గురువారం విద్యుత్ వైర్లు



తెగిపోయి రెండు పాడి గేదెలు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందాయి. మృతి చెందిన గేదెలు రాజేశుని ప్రణీత్, రాజేశుని లింగన్నకు చెందినవి. కాగా రెండు గేదెలు సుమారు లక్ష 20 వేల విలువ ఉంటుందని రైతులు తెలిపారు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని రైతులు కోరారు.

## అప్పులు తీసుకొని 'కోటి' రూపాయలకు 'కుచ్చుటోపీ'..?

**- అయోమయంలో అప్పుఇచ్చిన బాధితులు**

*మెట్‌పల్లి, ప్రభాతవార్త:*

మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అప్పులు, సేపాయిలు తీసుకొని బాధితులను మోసం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఓ 35 సంవత్సరాల యువకుడు గ్రామంలోని పండు ముసలి దగ్గరి నుండి పడితే ఏ వ్యక్తిని వదిలి పెట్టకుండా డబ్బులు అత్యవసరం అని చెబుతూ అప్పులు చేశాడు. పింఛన్ డబ్బులు పొదుపు చేసుకున్న వృద్ధ మహిళలు కూడా లక్షల్లో అప్పుజెప్పారు. చిన్న చితక కూలీ పనులు చేసుకునే వ్యక్తుల దగ్గర నుండి రూ. 5 వేల నుండి 10 లక్షల వరకు మొత్తంలో సుమారు కోటి రూపాయల డబ్బులు తీసుకున్నాడని, వాటిని ఇవ్వమని అడిగిన వారికీ ఏదో ఒక సాకు చెబుతూ గడిపాడు. గత కొద్ది రోజుల నుండి గ్రామానికి రాకుండా తప్పించుకు తిరుగుతుండగా.. బాధితులు గురువారం అప్పు తీసుకున్న యువకుడి ఇంటికి చేరుకోగా ఇంటి సభ్యులు కూడా పరారయ్యారు. మోస పోయమాని తెలుసుకున్న బాధితులు లబోదిబోమంటున్నారు. డబ్బులు ఇచ్చిన బాధితులకు న్యాయం జరిగేనా అని గ్రామంలో పలువురు పలురకాలుగా చర్చించుకుంటున్నారు.

# కోరుట్ల వార్త

## మాస్ట్రో కళాశాలలో మెహెందీ ఫెస్ట్-2024

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త

పట్టణంలోని మాస్ట్రో జూనియర్ కళాశాలలో ఆషాడ మాసం సందర్భంగా




విద్యార్థులచే మెహెంది ఫెస్ట్ -2024వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మన సంస్కృతి ప్రతిబింబేలా గోరింటాకుతో అందంగా ఒకరినొకరు అలంకరించుకున్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల రాజేష్ మాట్లాడుతూ ఆషాడ మాసంలో నిర్వహించుకునే ఈ మెహెంది వేడుకలు మన సంస్కృతిని, మన ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయన్నారు. ఈ వేడుకల్లో ఉపన్యాసకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని వాసవీ కళ్యాణ భవనంలో మాదకద్రవ్యాలు పౌర సమాజంలో వాటి ప్రభావాలుపై వెటర్నీరీ, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్, పలు



ప్రైవేట్ పాఠశాల, కళాశాలల విద్యార్థులకు అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల సీఐ సురేష్‌బాబు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలపైన ప్రతి విద్యాలయాల వద్ద ప్రత్యేక నిఘా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అనంతరం మాదకద్రవ్యాల వినియోగం, వాటి వాడకం వల్ల వచ్చే దుష్ప్రభాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు కిరణ్‌కుమార్, శ్వేత, ఎంఈఓ గంగుల నరేశం, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు మోటూరి రాజు, ఆవోపా అధ్యక్షుడు కోటగిరి మహేష్, ప్రచార కార్యదర్శి బుడికె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దే : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

రాయికల్, ప్రభాతవార్త

రైతులకు ఏకకాలంలో రూ. 2లక్షల రుణమాఫీ చేయడం దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లికించదగ్గ అంశమని, రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. మండలంలోని అల్లీపూర్ గ్రామంలోని రైతు వేదికలో రైతు రుణమాఫీ సంబరాల్లో పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని చెప్పడానికి ఇంతకు మించిన నిదర్శనం లేదన్నారు. రాహుల్‌గాంధీ వరంగల్లలో జరిగిన రైతు సంఘర్షణ సభలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని హామి ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించిందని, ఆగష్టు 15లోపు రెండు లక్షల లోపు ఉన్న రైతుల రుణాలు మాఫీ చేస్తుందనా న్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ముక్తేశ్వర్, ఏఈఓలు, విద్యుత్‌శాఖ డీఈ, టెక్నికల్ గంగారాం, విద్యుత్ శాఖ ఏఈడీ హరీష్, ఏఈ అర్జున్, విద్యుత్ సిబ్బంది రమేష్‌బాబు, గిర్మాజీ, కుమార్, గంగారాజు, శేఖర్, నాయకులు రాజలింగం, రాజరెడ్డి, దేవయ్య, గంగారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## గల్ఫ్ కార్మికులకు అండగా ఉంటాం

మేడిపల్లి, ప్రభాతవార్త

మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన దొడ్డి రాజేష్‌కుమార్ ఈనెల 12న తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని రాష్ట్ర గల్ఫ్ కన్వీనర్, భీమారం మండలాధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి,



మేడిపల్లి మండలాధ్యక్షుడు ఏనుగు రమేష్‌రెడ్డి పరామర్శించారు. ఆయన మరణానికి కారణాలు తెలుసుకొని మృతుని కుటుంబానికి అండగా ఉంటామని, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు విషయం తెలిపి ఆదుకుంటామన్నారు. పిల్లల భవిష్యత్తుకై కృషి చేస్తామని తెలిపి, ఆర్థికసహాయంతో పాటూ 50కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చేపూరి నాగరాజు, యూత్ అధ్యక్షుడు సాయిని గంగారెడ్డి, గ్రామ అధ్యక్షుడు కుందూరి చిరంజీవి, నాయకులు నరేష్, దేవయ్య, చంద్రయ్య, రాజేందర్, రాకేష్‌లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు చిట్టుమెల్లి రంజిత్‌గుప్తా పెద్దమ్మ మణెమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్, నాయకులు అల్లాడి శ్రీనివాస్, నేతి శ్రీనివాస్ తదితరులున్నారు.



## వన మహోత్సవంలో భాగంగా మొక్కల పెంపకం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 15వ వార్డులో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. అనంతరం కోరుట్ల అనుబంధ గ్రామమైన యెఖీన్‌పూర్‌లో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. గ్రామంలోని బేతాళ స్వామి ఆలయంలో బోరుబావి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, కౌన్సిలర్స్ ఆడెపు కమలమధు, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు నయీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు మహిపాల్‌రెడ్డి, అజయ్, సోగ్రాభీ, శంకర్‌గౌడ్, విజయ్, రాజేష్, లక్ష్మణ్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంబరాలు

వీణవంక, ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం లక్షా రూపాయల రుణమాఫీ ని పురస్కరించుకొని గురువారం వీణవంక మండలం చల్లూరు రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన నిధుల విడుదల కార్యక్రమంలో రైతులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రైతులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం నేతలు మాట్లాడుతూ.... రైతు రుణమాఫీ చారిత్రాత్మక విషయమని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని, ఎన్నికల సందర్భంగా 2 లక్షల రుణమాఫీ హామీని ఇవ్వడం జరిగిందని, ఇందులో భాగంగానే మొదటి విడత డబ్బులు లక్ష రూపాయల రైతుల ఖాతాల్లో గురువారం పడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి, సాహెబ్ హుస్సేన్, గంగాడి తిరుపతి రెడ్డి, రఘుపాల్ రెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, నాగిడి రాంరెడ్డి, మిర్యాల సమ్మిరెడ్డి, ఉపేందర్ రెడ్డి, మ్యాక వీరయ్య తో పాటు వివిధ గ్రామాల నేతలు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ సంబురాల్లో జువ్వాడి

కోరుట్ల, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆనాడు ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రూ. 2లక్షల మేర రుణమాఫీ కార్యక్రమాన్ని చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. గురువారం రూ. లక్ష లోపు రైతు ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా పట్టణంతో పాటూ మండలంలోని పలు గ్రామాల్లో సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పక్షాన నిలస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీయని కొనియాడారు. అనంతరం సీయం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**కథలాపూర్‌లో...**

కథలాపూర్ : మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద కాంగ్రెస్ సర్కార్ రెండు లక్షల రుణమాఫీ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాం గ్రెస్ అధ్యక్షుడు అజీం, పీసీసీ సభ్యులు తొట్ల అంజయ్య, నాయకులు చెదలు సత్యనారాయణ, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రుణం పొందిన రైతుకు రుణమాఫీ వర్తింపజేయాలి

**కుటుంబంలో ఒక్కరికే రుణమాఫీ ప్రభుత్వ జీవో అమలు చేయాలి**

**విధి విధానాలు తప్పక పాటించాలి**

**బ్యాంకు అధికారులు నిబంధనలను పాటించాలి**

**జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

క్రాప్‌లోన్ తీసుకున్న రైతుకు రుణమాఫీ వర్తింపజేయాలని కలెక్టర్ బి.సత్యప్రసాద్ పేర్కొన్నారు.గురువారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో వ్యవసాధికారులు ప్రభుత్వ ప్రవేట్ బ్యాంకింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవలె ప్రభుత్వం క్రాప్‌లోన్ రుణమాఫీకి సంబంధించి రుణం తీసుకున్న వారికి రుణమాఫీ వర్తింపజేయాలని ప్రతి కుటుంబానికి ఒక్కరు మాత్రమే అర్హులని ప్రభుత్వం జివో జారీ చేసిందని విధి విధానాలు తప్పక పాటించాలని నిర్లక్ష్యం వహించరాదని బ్యాంక్ అధికారులను ఆదేశించారు.367 జీవో క్రాప్‌లోన్ కట్‌ఆఫ్ డేట్‌లోపు ఉన్న ప్రతి రైతులకు రుణమాఫీ కచ్చితంగా అమలు చేయాలని కోరారు.రైతులలో ప్రధానంగా కొందరు ఈ కెవైసి కానీ వారు ఉన్నారని వారికి కూడా ఇబ్బంది కలగకుండా ఈకెవైసి చేయించాలని కోరారు.మహిళ శక్తి క్యాంటీన్లు కూడా మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.మన జిల్లాలో 300 మంది లబ్దిదారులు రుణాలు రిజెక్ట్ కావడం జరిగిందని తెలిపారు.ప్రతి కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందని క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆదేశించారు.అలాగే రైతు,మిత్ర కౌలు రైతు అర్హులు కాదని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పి డిప్యూటీ సీఈవో రఘువరన్,ఎల్‌డియం రాంకుమార్,జిల్లా వ్యవసాయ అధికారి వాణి,డిఆర్‌డివో సంపత్ రావు,బ్యాంక్ అధికారులు,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.






# లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో మన్నెగూడెంలో మెగా కంటి వైద్య శిబిరం

*భీమారం,ప్రభాతవార్త :*

కోరుట్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో రైతు వేదిక భవనంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ శిబిరానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది.దాదాపు 200 పేషెంట్లు రావడం జరిగింది.వచ్చిన అందరికీ కంటి పరీక్ష నిర్వహించడం జరిగింది.అందులో 50 మందికి కంటి ఆపరేషన్ చేయాల్సిన అవసరం ఉందని డాక్టర్ల బృందం తెలియజేయడంతో 50 మందిని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తిలో నడుస్తున్న హాస్పిటల్‌కి పేషెంట్లను తీసుకెళ్లడం జరిగింది.అలాగే మిగితా పేషెంట్లకు ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది.ఫాస్ట్ రీజన్ చైర్మన్ ఆడెపు మధు మాట్లాడుతూ ఈ లయన్స్ క్లబ్ కోరుట్లలో స్థాపించి దాదాపు 15 సంవత్సరాలు అవుతుందని సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు కోరుట్ల చుట్టుప్రక్క గ్రామాలలో చాలా కంటి శిబిరాలు నిర్వహించడం జరిగిందని అందులో 6000 మందికి ఉచిత ఆపరేషన్లు చాలామందికి ఉచిత మందులు ఇవ్వడం జరిగిందని ఈ లయన్స్ క్లబ్ ఎలాంటి లాభాపేక్ష లేకుండా కంటి ఆపరేషన్లు చేయిస్తుందని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుత్తులు నడుస్తున్న హాస్పిటల్‌కు మోతె బిందు ఆపరేషన్‌కు సంబంధించిన లెన్స్ అమెరికా నుండి వస్తాయని,ఇవి చాలా నాణ్యమైనవని తెలియజేయడం జరిగింది.కంటి ఆపరేషన్ అవసరమున్నవారు అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోరుట్ల చైర్మన్ కుందర మహేంధర్,సెక్రెటరీ గద్దె నరేందర్,జోన్ చైర్‌పర్సన్ ఆడెపు కమల ఫాస్ట్ రీజన్ చైర్మన్ ఆడెపు మధు,సింగిరెడ్డి,నరేష్‌రెడ్డి,కటుకం రమేష్,దాసరి పరందాం,పెడిమల్ల గంగాధర్,తోగేటి సత్యం,పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*

గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన రుద్రవేణి తిరుపతి గత నెలలో చనిపోగా అతని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించిన రాఘవపట్నం,గంగదేవిపల్లి గ్రామస్తులు.ఇరు గ్రామాల ప్రజలు చందాల రూపకంగా అందించిన యాభై ఒక్క వెయ్యి రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేసిన గ్రామస్తులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరు ఆపదలో ఉన్నవారికి సహకారం అందించాలని మానవ సేవే మాదవ సేవా అన్న నానుడిని నిజం చేస్తూ ప్రతి ఒక్కరు తమకు తోచిన విధంగా ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సహకారం అందించాలన్నారు.మా ఇరు గ్రామాల ప్రజలు ఆదపలో ఉన్నవారికి ఆర్థిక సహకారం అందించడానికి ఎల్లవేళలా ముందుంటున్నారని ఆపదలో ఆదుకున్న వారి దైవంతో సమానమని అన్నారు.ఆర్థికసహాకారం అందించిన దాతలకు ముదిరాజ్ సంఘ ప్రధాన కార్యదర్శి కాళ్ల రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాగం శంకరయ్య,మాజీ ఎంపిటిసిలు రాజేంధర్‌గౌడ్,మధుకర్‌రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ జలేందర్,మాజీ ఉపసర్పంచ్ అంజయ్య నాయకులు కాళ్ల రమేష్,శ్రీకాంత్,రాజేశం,చందు తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

# 5వ రోజుకు చేరిన సామూహిక శ్రీసాయి సచ్చరిత్ర పారాయణం

*జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :*

జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో జరుగుతున్న సామూహిక సాయి సచ్చరిత్ర పారాయణం ఈ గురువారంతో 5వ రోజుకు చేరింది.ఉదయం సత్సంగం,భజనలు, సామూహిక శ్రీవిష్ణు సహస్రనామ పారాయణం,జరిగింది.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహక కమిటీ ప్రతినిధి మార కైలాసం మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఈ సాయి సచ్చరిత్ర పారాయణం భక్తులు చేస్తున్నారని,అలాగే వారి కోరికలు,తీరుతున్నాయని అన్నారు.108 కళశాలు స్థాపించి సామూహిక పారాయణం చేయడం వల్ల దైవ శక్తి,ఇనుముడిస్తుందని పారాయణ సమయంలో ఒకరోజు ఆషాడ మాసం పురస్కరించుకొని పారాయణం చేస్తున్న భక్తులకు వనభోజనాలు, పారాయణమయ్యాక విహార యాత్రకు కూడా తీసుకెళుతున్నారని ఇట్టి కార్యక్రమంలో చెప్పారు.



# మేము సైతం వనమహోత్సవంలో

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*

మేము సైతం వనమహోత్సవంలో భాగస్వాములవుతాం అంటూ ముందు కదిలారు.వెనుగుమట్ల గ్రామస్తులు.75వ వనమహోత్సవంలో భాగంగా బిజెపి జిల్లా మాజీ కార్యవర్గ సభ్యులు ఏలేటి లింగారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ శివారులో గొల్లపల్లి వెనుగుమట్ల రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ చెట్లను పెంచడం ద్వారా స్వచ్ఛమైన గాలి,వాతావరణం అధిక వర్షాలు కురిసేందుకు సహకరిస్తాయని అన్నారు.అందుకే ప్రతి ఒక్కరూ తమ గ్రామంలో తమ ఇళ్ల వద్ద కనీసం ఒక్క మొక్క అయినా నాటి ప్రకృతిని పెంపొందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయిని రాజవ్వ,జక్కుల లస్మయ్య,ఏలేటి రవీంధర్‌రెడ్డి,వొడ్నాల లక్ష్మిరాజం,తెనుగు పోషయ్య,తునికి నర్సయ్య సహ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# జగిత్యాల మున్సిపల్ కౌన్సిలర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణంలోని చింతకుంట 11వ వార్డు బాలె లతశంకర్ అత్తమ్మ మాజీ కౌన్సిలర్ బాలె శంకర్ తల్లి బాలె భీమ రాజమ్మ అనారోగ్యంతో మరణించగా వారి పార్ధీవ దేహానికి పూలమాలతో నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్.వారి వెంట కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్స్ మాజీ కౌన్సిలర్స్ వివిధ హోదాలో ఉన్న నాయకులు ఉన్నారు.

# అధికారులు.. మత్స్యకారుల అభివృద్ధికి తోడ్పడాలి

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:
జిల్లా మత్స్య శాఖ అధికారులు నిబద్ధతతో పనిచేసి మత్స్య కారుల అభివృద్ధికి, పురోగతికి తోడ్పడాలని మెట్‌పల్లి గంగపుత్ర సంఘాల అధ్యక్షుడు కంతి హరికుమార్ అన్నారు. గురువారం ఆయన మెట్‌పల్లిలోని స్థానిక విలేకరులతో మాట్లాడారు. జిల్లా మత్స్య శాఖ కార్యాలయం అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని మండి పడ్డారు. ఉమ్మడి జిల్లాలో చేప పిల్లల విత్తన కేంద్రం లేకపోవడం ప్రధాన సమస్యగా మారిందని, అధికారులు ప్రతియేటా ఆంధ్ర లాంటి సుదూర ప్రాంతాల నుండి చేప పిల్లలను దిగుమతి చేసుకొని చెరువులో వదులుతుంటారని, దీంతో ఆక్సిజన్ అందక వేలల్లో చేపలు మృత్యువాత పడుతుండడంతో మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. దీనిని ప్రభుత్వం ప్రధాన సమస్యగా పరిగణించాలని కారు. అలాగే ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోలేని నిరుపేద మత్స్యకారులు ఎందరో జిల్లాలో చేపల వేటపై ఆధారపడి జీవిస్తున్నారని, ప్రతి ఒక్క మత్స్యకారుడు ఆర్థిక సామాజిక ప్రయోజనాలు పొందాలంటే ప్రభుత్వం క్షేత్రస్థాయి పెట్టుబడులతో మత్స్యకారులను ప్రోత్సహించాలని, అలాగే సాంకేతిక సేవలను అందించడం ద్వారా తోడ్పాటునందించాలని కోరారు.

# పిల్లల తల్లులకు అమ్మమాట అంగన్వాడీ బాటపై అవగాహన

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:
పట్టణ 6వ అంగన్వాడీ సెంటర్ టీచర్ మాదాస్తు పద్మ అమ్మ మాట అంగన్వాడీ బాట ప్రోగ్రామ్‌లో భాగంగా మూడు నుంచి ఐదు సంవత్సరాల



పిల్లలను అంగన్వాడీ సెంటర్స్‌లో చేర్పించడానికి ఇంటిటికి వెళ్లి చిన్న పిల్లలు ఉన్న తల్లిదండ్రులకు అవగాహన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్‌లో పిల్లలకు బోధించే విద్య నాణ్యత ఉందని అలాగే పిల్లలకు పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఆటలపై అవగాహన కలిగిస్తూ పిల్లలు పేరెంట్స్ చెప్పి సెంటర్స్‌లో పిల్లలను చేర్పించాలని కోరినట్లు తెలిపారు.

# సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:
టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు అనంతరం వారు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీకి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవడంతో రైతుల్లో ఆనందం నెలకొందని తెలిపారు. 2018 డిసెంబర్ 12 నుండి 2023 డిసెంబర్ 9 మధ్య కాలంలో రుణాలు పొందిన రైతులు ఈ పథకానికి అర్హులు అని పేర్కొన్నారు. అసలుతో పాటు వడ్డీకి కూడా రుణమాఫీ వర్తిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాకిటి సత్యంరెడ్డి, కూన గోవర్ధన్, మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా, టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# పచ్చని చెట్లతో ప్రజలకు ఆహ్లాదం

## - ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:
పచ్చని చెట్ల వల్ల ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండటంతో, మన ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతాయని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. మెట్‌పల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో పట్టణంలోని కుస్‌సింగ్



కుంట పార్క్‌లో గురువారం జరిగిన 'వన మహోత్సవం' కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, వాటి సంరక్షణకు కృషి చేయాలని, అలాగే అధికారులు పట్టణంలో మొక్కల పెంపకం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, కమిషనర్ తోగిటి మోహన్‌తో కలిసి పార్క్‌లో మొక్కలు నాటి, నీరు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ బోయినిపల్లి చంద్రశేఖర్‌రావు, కౌన్సిలర్‌లు ఒజ్జెల బుచ్చిరెడ్డి, ద్యావనపెల్లి వరలక్ష్మి రాజారాం, పురుషోత్తం, మున్సిపల్ డీఈ వెంకటేశ్వర్, ఏఈ అరుణ్‌కుమార్, రత్నాకర్, ముజీబ్, మున్సిపల్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ గర్వనీయం

మెట్‌పల్లి, ప్రభాతవార్త:
కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులకు రుణమాఫీ అమలు చేయడం గర్వనీయమని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మెట్‌పల్లి మండల అధ్యక్షుడు నేరెళ్ళ శ్రీనివాస్ గురువారం పత్రిక ప్రకటనలో తెలిపారు. రెండు లక్షల రుణమాఫీలో భాగంగా గురువారం రూ. లక్ష లోపు రుణాలు తీసుకున్న రైతులందరికి రుణాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్రారంభించడం రైతులకు శుభతరుణమని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం అంతట పండగ వాతావరణ సంతరించుకుందని, రుణమాఫీ చేయడం అనేది భారతదేశ చరిత్రలోనే తెలంగాణ మోడల్ అని గర్వంగా చెప్పుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతుందన్నారు.



# మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్ నాశనం చేసుకోవద్దు

పెద్దపల్లి, ప్రభాతవార్త:
మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్ నాశనం చేసుకోవద్దని పెద్దపల్లి సిఐ ఆర్.కృష్ణ విద్యార్థులకు సూచించారు. యాంటి డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా పెద్దపల్లిలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో యువతకు మత్తుపదార్థాల వల్ల కలిగే అనర్థాలపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్తుకు సరదా అలవాటు పడితే దానికి బానిసలుగా మారి, భవిష్యత్ పూర్తిగా అంధకారం చేసుకోవద్దని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మల్లేశ్ తదితరులున్నారు.



# మెట్‌పల్లి వార్త



ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

# గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయాలి

## - ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన

పెద్దపల్లి, ప్రభాతవార్త:
గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయాలని, గ్రూప్ 2, 3 పోస్టులను పెంచాలని పెద్దపల్లి జిల్లా గ్రంథాలయం ముందు ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ విద్యార్థి




యువజన సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ల సందీప్, జిల్లాల ప్రశాంత్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్ మౌర్యలు మాట్లాడారు. ఇప్పటికైనా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ 2 పరీక్షలు డిసెంబర్ నెల వరకు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో నిరుద్యోగులను కలుపుకొని రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు గద్దల సిద్ధార్థ, నాయకులు రోషన్, రాజు, డివైఎఫ్ఐ నాయకులు శ్రీనివాస్, నవీన్ తెలిపారు.

# రక్షణ చర్యల్లో నిర్లక్ష్యం మూలంగానే ఓసిపి 2లో ప్రమాదం

## - ఇద్దరు కార్మికుల మృతికి అధికారులే పూర్తి బాధ్యత వహించాలి

## - తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త:
రక్షణ చర్యల్లో నిర్లక్ష్యం మూలంగానే సింగరేణి ఓసిపి 2లో ప్రమాదం జరిగి, ఇద్దరు కార్మికులు ఉప్పు వెంకటేశ్వర్లు, విద్యా సాగర్ మృతి చెందారని తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య, కో కన్వీనర్ గాండ్ల మల్లేశం ఆరోపించారు. మూడు రోజులుగా కురిసిన వర్షాల కారణంగా ఓసిపి 2లో మట్టి కుప్పలు ఎలా ఉన్నాయో, ఎక్కడ ఏమవు తుందో తెలియని పరిస్థితిలో ష్టైడ్ రోజున కూడా కార్మికులతో అత్యంత నిర్లక్ష్యంగా పని చేయించడం మూలంగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని అన్నారు. దీనికి సింగరేణి రక్షణ శాఖ అధికారులదే పూర్తి బాధ్యత అని అన్నారు. నిండు ప్రాణాలు పోవడానికి కారకులైన ఓసిపి 3 అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇన్సూరెన్స్ ద్వారా వచ్చిన డబ్బులే కాకుండా ఒక్కొక్కరి కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.



# సంక్షేమ పథకాల అమలులో అధికారుల పాత్ర కీలకం

## -జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

సంక్షేమ పథకాల అమలులో అధికారుల పాత్ర కీలకం అని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ అన్నారు. గురువారం సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై కలెక్టర్ సందీప్ కుమార్, జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్, జిల్లా అధనపు కలెక్టర్ ఖీమ్యానాయక్,అధికారులతో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖల అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను,వి ద్య, వైద్యం సంక్షేమ రంగంలో ఎస్టీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను కలెక్టర్ వివరించారు.గిరిజనుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా కృషి చేసేందుకు ఎస్టీ కమిషన్ ప్రతి మూడు నెలలకు ఒకసారి క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తుందని దేశవ్యాపంగా వ్యక్తిగతంగా పర్యటిస్తూ గిరిజనుల జీవితాల పురోగతి కలిగించేందుకు పని చేస్తుందని అన్నారు.గిరిజన సంక్షేమ వసతి గృహాలలో మౌళిక వసతులు కల్పించాల్సి ఉంటుందని అవసరమైన చిన్న చిన్న మరమత్తులు కింది స్థాయిలో చేసుకోవాలని సూచించారు. గిరిజనులు అధికంగా ఉన్న గ్రామాలలో సిసి రోడ్లు నిర్మాణం అవసరమైన ట్రైనింగులు,గ్రామీణ యోజన పథకం కింద చేపట్టాలని అన్నారు.గిరిజనుల హక్కుగా రావాల్సిన పోడు పట్టా భూములు అర్హత మేరకు పకడ్బందీగా సర్వే నిర్వహించి పంపిణి చేయాలని అధికారులకు సూచించారు.అనంతరం జిల్లా అధికారలు వివిధ వర్గాల ప్రజ సంఘ నాయకులు జాతీయ కమిషన్ సభ్యులను సన్మానించారు.ఈ సమావేశంలో ట్రైబల్స్ వెల్ఫేర్ అధికారి జనార్ధన్,సిరిసిల్ల వేములవాడ అర్డీవో రమేష్, రాజేశ్వర్, జిల్లా అధికారలు పాల్గొన్నారు.





# చండీ మహాయాగం గోడ పత్రుల అవిష్కరణ

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

పట్టణంలోని శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయం కమిటి అధ్వర్వంలో నిర్వహించే చండీ మహాయాగం గోడపత్రులను మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ గురువారం పద్మశాలి సంఘం కార్యలయంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వేంకటరమణ అధ్వర్వంలో అవిష్కరించారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ సిరిసిల్ల శ్రీలలితా పరమేశ్వరి లక్ష్మినారయణ ఉమామహేశ్వర సహిత శివ భక్త మర్కండేయ స్వామి దేవాలయం పునఃనిర్మాణం పనులు తర్వగా పూర్తి అయ్యేలా,సిరిసిల్ల సంక్షోభం నివారణ లోక కళ్యాణ్యార్ధం చండి మహాయాగం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ నెల 29 నుండి 31వరకు శ్రీశివ భక్త మర్కండేయ స్వామి దేవాలయంలో చండియాగం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. చండిమహాయాగం నిర్వహణ కమిటి ఏర్పాటు చేసి తద్వారా పద్మశాలి కులబాందవులందరికి భాగస్వాములు కావలని అన్నారు. ఇట్టి యాగంలో ప్రజలందరు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాల్పిందిగా కొరారు.అనంతంరం చండియాగం నిర్వహించే ప్రదేశం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంగీతం శ్రీనివాస్,మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, పట్టణ అద్యక్షుడు జిందం చక్రపాణి, గుండ్లపల్లి పూర్ణచందర్, మహిళ విభాగం అధ్యక్షురాలు కాముని వనిత, అడెపు భాస్కర్, బోల్లి రాంమోహన్, గాజుల నారయణ,గాజుల బాలయ్య, మోర రవి, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్

## - జిల్లా కేంద్రంలో రైతు రుణమాఫీ సంబరాలు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. రైతులకు రుణామాఫీ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా లో టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు.అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుండి చంద్రంపేట రైతువేదిక వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ అదేశాల ప్రకారం మొదటి విడుతలో జిల్లాలోని అర్హులైన 23వేల 986 మంది రైతులు లక్ష రుపాయాల లోపు రుణం సోమ్మును ప్రభుత్వం బ్యాంకులో జమ చేయడం జరుగుతుందని అన్నారు.రైతులకు రైతు రుణమాఫీ సోమ్ము చేరేలా బ్యాంకులు,వ్యవసాయ అదికారుల సమన్వయంతో పని చేయడం జరుగుతుందని అన్నారు.రైతు మోహంలో సంతోషం చూడాలని వరంగల్ సభలో రాహుల్ రైతు డిక్లేరేషన్ అమలు చేయడం జరిగిందని తెలిపారు.అగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ రైతులకు ఖాతలో జమ చేయడం జరుగుతుందని అన్నారు.వ్వవసాయం దండగ కాదు పండగ అనేల చేయడం జరుగుతుందన్నారు.దేశంలో కనివిని ఎరుగని రీతిలో 32 లక్షల మంది రుణమాఫీ చేశామని తెలిపారు. అరు గ్యారంటీల అమలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల ,బీసి,మైనార్టీలకు రైతులకు అండగా ఉంటుందని అన్నారు.గతంలో పది సంవత్సరంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అరకోరగా విడుదల చేసి రైతులకు మిత్తికి సరిపోలేదని అన్నారు.రైతును రాజు చేయడం ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.రైతు వేదికలో నిర్వహించిన వీడియో కాన్పురెన్స్ లో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ హజరయ్యరు.అనంతరం రైతులకు స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,సూరర దేవరాజు, సంగీతం శ్రీనివాస్, గడ్డం నర్సయ్యా, తిరుపతి,శ్రీకాంత్, కాముని వనిత, నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# నేడు రైతువేధికలో రుణమాఫీ సంబరాలు

**రుద్రంగి, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురువారం లక్షరూపాయల రుణమాఫీని అమలు చేస్తున్న నేపథ్యంలో రుద్రంగి మండల కేంద్రంలో రైతువేధికలో



రైతులతో కలిసి సంబరాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వ్యవసాయ విస్తారణ అధికారి జ్యోతి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేరుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రుణమాఫీ లాంచనంగా ప్రారంభించి రైతులతో లబ్ధిదారులతో ముఖాముఖిగా మాట్లాడారు. రుద్రంగి రైతు వేధిక ద్వారా రుద్రంగి రైతులు ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాధభాయ్, మండల తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీఓ నటరాజ్, డిప్యూటీ తహసీల్దార్ యాదగిరి, ఎంపీఓ సుధాకర్, కేడీసీసీ బ్యాంకు మేనేజర్ రమేష్, ఉద్యానవన అధికారి గోవర్ధన్, వ్యవసాయ విస్తారణ అధికారి విజయ్, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, సింగిల్‌విండో చైర్మన్ చిన్నారెడ్డి, మాజీ జడ్పీటీసీ మీనయ్య, గ్రామా మాజీ సర్పంచ్ ప్రభలత, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# సీఎం,మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

**రామగిరి-ప్రభాతవార్త :**

రామగిరి మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు చిత్రపటాలకు రామగిరి మండల ఆర్ఎపీ,పీఎంపీ డాక్టర్లు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన మంథని డివిజన్ ఆర్ఎంపీ, పీఎంపీల అధ్యక్షుడు కసివోజ్జుల వీరాచారి, జిల్లా కోశాధికారి శంకర్, డివిజన్ సెక్రటరీ పైడయ్య లు హాజరై మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఆర్ఎంపీ, పీఎంపీలను గుర్తించి శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ఇచ్చేందుకు జీవో జారీ చేయాలని, జిల్లా కలెక్టర్ల సమావేశంలోతెలపడం సంతోషకరమన్నారు. అలాగే గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పారామెడికల్ బోర్డు ద్వారా కొంతమంది ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఆ తర్వాత పదేళ్లు పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్ఎంపీ, పీఎంపీ లను గుర్తించలేదని బాధాకరం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా ఉన్న శ్రీధర్ బాబు ఆర్ఎంపీ, పీఎంపీల సమస్యలపై పరిష్కారం దిశగా కృషి చేస్తానని మేనిఫెస్టోలో చేర్చడం జరిగిందన్నారు. మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆర్ఎంపీ, పీఎంపీలను గుర్తించినందుకు మంథని డివిజన్ తో పాటు రాష్ట్రంలో ఉన్న ఆర్ఎంపీ, పీఎంపీల తరపున కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల ఆర్ఎంపీ, పీఎంపీల ఆధ్యక్షులు డాక్టర్ బొద్దుల జగదీశ్వర్, జనరల్ సెక్రటరీ వొల్లాల మల్లేష్, ట్రెజరరీ అనిల్, ఉపాధ్యక్షులు రమేష్, సుభాష్,శంకర్, సురేష్, ఇజ్జగిరి రాజు, ఆనంద్, రాము లతో పాటు సీనియర్ ఆర్ ఎంపీ, పీఎంపీ లు పాల్గొన్నారు.



# రుణమాఫీతో రైతు కళ్లల్లో ఆనందం





- ఈ సిఎం.. రైతుల పాలిట హన్మంతుడు.. ఒడితల ప్రణవ్

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** అసెంబ్లీ సాధారణ ఎన్నికలకు ముందు వరంగల్ డిక్లరేషన్‌లో రైతులకు ఇచ్చిన హామీల ప్రకారంగా గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా మొదటి దఫాగా లక్షరూపాయల లోపు పంట రుణాన్ని 11లక్షల 8వేల రైతుల ఖాతాల్లోకి 6098 కోట్ల నిధులను రైతుల్లో ఖాతాల్లో జమ చేయడం నిజంగా ఈ సిఎం రేవంత్ రైతుల పాలిట హన్మంతు అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబు సిఎం కొనియాడారు. వ్యవసాయం దండుగా ఉన్న నానుడు నుంచి వ్యవసాయం, వ్యవసాయం చేసే రైతు బాగుపడాలని ఆలోచించే ఒకే ఒక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, రైతుల కళ్లల్లో ఆనందమే తమ ప్రభుత్వ లక్ష్యమని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబు అన్నారు. గురువారం రైతులకు రుణమాఫీ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామానికి చెందిన వెంకట్‌రెడ్డి అనే ఆదర్శ రైతుని స్వయంగా ప్రణవ్‌బైక్‌పై వెంట బెట్టుకుని సుమారు 150మంది రైతులతో బైక్ ర్యాలి చేస్తూ, రైతు వేదికల వద్దకు వెళ్లి సిఎం ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రారంభించే టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. లక్షలోపు ఉన్న రైతుల రుణాలను రుణమాఫీ కోసం ప్రభుత్వం 7వేల కోట్లను రైతుల అకౌంట్లలో జమ చేసిందని తెలిపారు. అనంతరం రైతులతో కలిసి స్వీట్లు పంచుతూ బాణసంచా కాల్చి రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో రైతు ప్రభుత్వం మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తుందని ప్రణవ్ అన్నారు. దేశ, రాష్ట్ర చరిత్రలో రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఏకకాలంలో 31వేల కోట్ల రుణాలను మాఫీ చేస్తున్నామని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఒకేసారి రుణమాఫీ జరుగుతుందని ప్రణవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ తప్ప ఏ ప్రభుత్వాలు ఇలాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకోలేదని, ఈ సందర్భంగా హుజురాబాద్ రైతుల పక్షాన, కాంగ్రెస్ పార్టీ నాయకుల పక్షాన ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలకు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం రైతులకు కన్నీళ్లు మిగిల్చి రుణమాఫీ పేరుతో కాలయాపన చేసి పూర్తిగా రుణమాఫీ చేయకుండా బ్యాంకుల చుట్టు తిప్పించుకున్నారని, కానీ సిఎం రేవంత్‌రెడ్డి సర్కార్ రాగానే చెప్పిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అందరికి చేస్తామని అన్నారు. గత ప్రభుత్వాలు 7లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసిన అవన్నింటిని అధిగమించి 7నెలల్లో రైతులకు ఇచ్చిన మాట తప్పవద్దనే ఉద్దేశం కొద్ది సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ ఇటు రైతుల సంక్షేమాన్ని రేవంత్‌రెడ్డి సర్కార్ చూస్తుందని అన్నారు. ఇప్పటికే ఆరు గ్యారెంటీల ద్వారా ప్రజలకు మరింత చేరువవుతామని ప్రణవ్‌బాబు అన్నారు. లక్ష వరకు ఉన్న రుణాలను వారి ఖాతాలలో డబ్బులను ప్రభుత్వం వేస్తుందని, రెండోవ విడుతలో లక్ష 50వేల ఉన్న వారికి ఈ నెలాఖరు వరకు మాఫీ చేస్తామని, వంద్రాగస్టు వరకు రెండు లక్షల వరకు ఉన్న రైతుల రుణాలను పూర్తిగా మాఫీ చేస్తామని అన్నారు. రుణమాఫీకి సంబంధించి ఏదైన సమస్యలు ఉంటే సంబంధిత బ్యాంకుకు వెళ్లి అక్కడ తమ సమస్యను పరిష్కారం చేసుకొనడానికి నోడల్ ఆఫీసర్ ఉంటాడని, అక్కడ తమ సమస్యను తీర్చుకోవాలని ప్రణవ్‌బాబు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు కొండాల్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, పొనగంటి మల్లయ్య, పుల్ల రాధలతో పాటు పలువురు రైతు సమన్వయ కర్తలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం



- ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ
- కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతులు, సామాన్య ప్రజలు సంతోషం
- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ - పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** రైతాంగ సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.రాష్ట్ర రైతాంగానికి 1 లక్ష రూపాయల రుణాలను కాంగ్రెస్ ప్రభుత్వం మాఫీ చేస్తున్న సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నివాసం నుండి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎంపి రాహుల్‌గాంధీ,సిఎం రేవంత్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మాజీ మంత్రి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి,మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి శోభారాణిలు చిత్రపటాలకు కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్,జీవన్‌రెడ్డిలు మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నెల ముందుగా రైతులకు రుణమాఫీ అమలు చేస్తూ రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి,ఉన్న చిత్తశుద్దిని నిరూపించుకుందన్నారు.ఈ పథకం ఫస్ట్ ఫేస్‌ను లక్ష రూపాయల రుణాలను మాఫీ చేశారన్నారు.అన్నం పెట్టే రైతులను అప్పుల ఊబి నుండి ఆశల సాగు వైపు నడిపించేందుకు ఈ రైతు రుణమాఫీ పథకం అమలు చేయడం జరిగిందన్నారు.ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ప్రతి రైతుకు మేలు జరగాలన్నదే కాంగ్రెస్‌పార్టీ లక్ష్యమన్నారు.ఇది తెలంగాణ చరిత్రలో రైతు సంక్షేమ అధ్యయనంగా నిలిచిపోతుందన్నారు.రైతు రుణమాఫీ గురించి 20 సంవత్సరాలు చెప్పుకోవాలని గతంలో కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన ఉచిత కరెంటు,ఆరోగ్యశ్రీ,ఇందిరమ్మ ఇండ్లు గురించి ఇప్పటికే చెప్పుకుంటున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గిరి నాగభూషణం,ముస్కు ఎల్లారెడ్డి,కళ్లెపల్లి దుర్గయ్య,కొత్త మోహన్,బండ శంకర్,గాజుల రాజేందర్,రమేష్‌బాబు,రాధకిషన్,అంకతి గంగాధర్,జున్ను రాజేందర్,అల్లాల రమేష్‌రావు,నేహాల్,గుండా మధు,పరిక్షిత్ రెడ్డి,కౌన్సిలర్ నక్క జీవన్,హనుమండ్ల జయశ్రీరఘు,ముంజల రఘువీర్‌గౌడ్,ఎన్నం మధుకర్ రెడ్డి,రాజేష్,బొల్లి శేఖర్,పిప్పరి అనిత,గంగం రెడ్డి,కొప్పెర వెంకట్‌రెడ్డి,నారాయణరెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి రైతుకు రుణ మాఫీ అందేలా కట్టుదిట్టమైన చర్యలు



- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రైతు రుణ మాఫీపై బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణ మాఫీ పథకం మన జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు వర్తించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రైతు రుణ మాఫీపై బ్యాంకర్లు, వ్యవసాయాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన రెండు లక్షల రుణ మాఫీ పథకాన్ని మన జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు ప్రకారం ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల వరకు అసలు, వడ్డీ మాఫీ అవుతుందని అన్నారు. రేషన్ కార్డు రైతు రుణ మాఫీ పథకం అమలుకు తప్పనిసరి కాదని, రైతు కుటుంబాన్ని గుర్తించేందుకు ఒక ప్రామాణికంగా మాత్రమే రేషన్ కార్డును వినియోగిస్తున్నామని, భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణ మాఫీ పథకం అమలవుతుందని, ఈ అంశంపట్ల రైతులలో ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రుణ మాఫీ పథకంపై రైతుల ఫిర్యాదులను నమోదు చేస్తే 30 రోజులలో పరిష్కరించడం జరుగుతుందని, మన జిల్లాలో ఫిర్యాదుల నమోదు కోసం ప్రత్యేకంగా జిల్లా కలెక్టరేట్‌లో టోల్ ఫ్రీ నెంబర్ నెంబర్‌ను సైతం ఏర్పాటు చేశామని, రైతు రుణ మాఫీ పథకంపై రైతులు తమ సందేహాలను 18005995459 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రైతు రుణ మాఫీ టోల్ ఫ్రీ నెంబర్ 18005995459ను జిల్లా అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, జీవి.శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి, ఎల్‌డిఎం వెంకటేష్, బ్యాంకర్లు, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

## పెండింగ్ బిల్లుల చెల్లింపులకై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళేలా భవిష్యత్ కార్యాచరణ

**బోయినిపల్లి, ప్రభాత వార్త:** బోయినిపల్లి మండల కేంద్రంలో తాజా, మాజీ సర్పంచ్‌ల జేఏసి జిల్లా కమిటి ఆధ్వర్యంలో గురువారం పెండింగ్ బిల్లులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కోసం భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరిగింది. మన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు వినతి పత్రం ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు వినతి పత్రం ఇవ్వాలని నిర్ణయించారు. తర్వాత రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు కు వితి పత్రం ఇవ్వాలని, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కు వినతి పత్రం ఇవ్వాలని నిర్ణయించారు. సిఎం రేవంత్ రెడ్డి, గవర్నర్‌కు వినతి పత్రం ఇవ్వాలని నిర్ణయించారు. అనంతరం మళ్ళీ భవిష్యత్ కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో తాజా, మాజీ సర్పంచ్‌లు, నాయకులు, అధ్యక్షులు అక్కినపల్లి కరుణాకర్, ఉపాధ్యక్షులు గసప శివ జ్యోతి, ప్రధాన కార్యదర్శి దుమ్మ అంజయ్య, కోశాధికారి వెన్నమనేని వంశీకృష్ణ రావు, కార్యదర్శి చల్ల నారాయణ, సంయుక్త కార్యదర్శి వలకొండ వేణుగోపాల రావు, కోలా నర్సయ్య, కార్యవర్గ సభ్యులు బూర్గుల నందయ్య, కేర్తిరెడ్డి వెంకట నరసింహ రెడ్డి, తాడేపు ఎల్లం, దోమకొండ ఎల్లం, ఊరాడి రాంరెడ్డి, పడిగల రవీందర్, గాండ్ల సుమతి, రవి నాయక్ పాల్గొన్నారు.



## రుణమాఫీ పై కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకాలు

**మల్యాల, ప్రభాత వార్త:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మల్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ, సిఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వర్ రావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంలకు కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అంతేకాకుండా మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన సిఎం వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులతో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# దేశచరిత్రలోనే రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్

**రైతుల కళ్లల్లో ఆనందం**

**రైతువేధికల్లో సంబరాలు**

**మాజీ మంత్రి హరీష్‌రావు రాజీనామాకు సిద్ధమా**

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

*మానకొండూర్, ప్రభాతవార్త :*

దేశచరిత్రలోనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని డీసీసీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతువేదికలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా రైతురుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి రాజేందర్‌రావుతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీంద్రచారి ఆధ్వర్యంలో సదాశివపల్లి చౌరస్తానుండి మానకొండూర్ కేంద్రంలోని రైతు వేధిక వరకు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖమంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు మండల కాంగ్రెస్ నేతలు, రైతులు పాలాభిషేకం చేసి, అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతురుణమాఫీ మొదటి విడత కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 37.745రైతులు, మానకొండూర్ నియోజకవర్గంలో 15.447మంది రైతులు లబ్ధిపొందాలని తెలిపారు. పదేళ్ల అధికారంలో ఉన్న కేసీఆర్ రైతులకు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి రైతులను మోసం చేశారని ఏనాడు రైతుల కష్టాలను పట్టించుకోలేదని ఆరోపించారు. బిఆర్‌ఎస్ పార్టీ రైతు రుణమాఫీ చేయలేకపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకే విడతలో 31వేలకోట్లపై రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేయడంతో రాష్ట్రంలోని రైతన్నలు కళ్లల్లో ఆనందంతో సంబరాలు జరుపుకుంటున్నారని తెలిపారు. ఆగస్టు 15వరకు రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని రైతులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రైతుల రుణమాఫీ చేసి రైతన్నల పక్షాన అండగా నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే కవ్వంపల్లి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు రెండులక్షల రుణమాఫీ చేస్తే తాను రాజీనామా చేస్తానని రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్న మాటకు కట్టుబడి రాజీనామాకు సిద్ధంగా ఉండాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుల రుణమాఫీ చేయడంతో పల్లెల్లోని రైతులు ఆనందోత్సవాల మధ్య సంబరాలు జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్రచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రామిడి తిరుపతి, డీసీసీ కార్యదర్శి గసిగంటి సంపత్, మండల కిసాన్‌సెల్ అధ్యక్షుడు రామిడి తిరుమల్‌రెడ్డి, మద్రి ఓదెలు, రేమిడి శ్రీనివాస్‌రెడ్డి, కొండ్ర సురేష్, కనకం అశోక్, ఎడ్ల శ్రీధర్, కనక రాజేశం, కనకం కుమార్, వాల అంజిత్‌రావు, మాశం సాగర్, ముక్కెర సతీష్, కొండ్ర శంకర్, రాపాక సుభాష్, మండల కాంగ్రెస్ నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.





# కరీంనగర్ వార్త

## మూతపడ్డ వాటర్‌ప్లాంట్

**పచ్చునూరులో త్రాగునీటికోసం ప్రజల ఇబ్బందులు**

**పట్టించుకోని పాలన అధికారులు**

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మానకొండూర్ మండల పరిధిలోని పచ్చునూర్ గ్రామంలో తాగునీటీ కోసం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు వాటర్ ప్లాంట్ ద్వారా గత కొంతకాలంగా 5రూపాయలకే 20లీటర్ల తాగునీటిని అందించడం జరుగుతుంది. సుమారుగా 18రోజులనుండి వాటర్‌ప్లాంట్ మూతపడింది. దీంతో గ్రామంలోని వాటర్‌ప్లాంట్ మూతపడడంతో లక్ష్మీపూర్ గ్రామంలోకి వెళ్లి తాగునీటిని తెచ్చుకోవాల్సిన ఇబ్బందులు పడుతున్న సంబంధిత పాలన అధికారులు ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మూతపడ్డ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని జిల్లా అధికారులను ప్రజాప్రతినిధులను గ్రామస్తులు కోరుతున్నారు. ఇదేవిషయమై ఇంచార్జి గ్రామపంచాయతీ కార్యదర్శి రాకేష్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించే వాటర్‌ప్లాంట్‌ను తక్షణమే మరమ్మత్తులు చేపట్టి నాలుగురోజుల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజలకు తాగునీటిని అందిస్తామని తెలిపారు.




# ఏకకాల రైతు రుణమాఫీపై కాంగ్రెస్ నాయకుల సంబరాలు

## నర్మాల రైతువేదికలో రైతులతో వీడియో కాన్ఫరెన్స్

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడాన్ని హర్షిస్తూ మండల కాంగ్రెస్ నాయకులు గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బాణసంచాలు పేల్చి కాంగ్రెస్ అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. గతంలోని ప్రభుత్వం రుణమాఫీ పేరిట కాలయాపన చేసి పూర్తి స్థాయిలో రైతులకు న్యాయం చేయలేకపోయిందని విమర్శించారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేయడం హర్షించతగిదన్నారు. అనాదిగా రైతుల శ్రేయస్సు, సంక్షేమం కోసం పాటుపడ్డ చరిత్ర కాంగ్రెస్ పార్టీదే అన్నారు. వ్యవసాయానికి పూర్వవైభవం తెచ్చి రైతుల కళ్లలో ఆనందం చూడాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి తపనని కొనియాడారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాట తప్పకుండా మడమ తిప్పకుండా రైతులకు ఇచ్చిన హామీ నేరవేర్చిందన్నారు. అనంతరం మండల పరిధిలోని నర్మాల గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులు, నాయకులు రైతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేందర్, మండల నోడల్ అధికారి మహేశ్వరి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, ప్రధాన కార్యదర్శి మూల రాంచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్‌లు అక్కపల్లి రాజనర్సింహారెడ్డి, తిరుపతిగౌడ్, అక్కపల్లి బాలయ్య, మాజీ ఎంపీటీసీ మెర్గు నాగభూషణం, నాయకులు పర్శరాములు, భూమరాజం, నాయకులు ఎర్ర నర్సయ్య, బంగ్లా రాజుగౌడ్, ఎడబోయిన ప్రభాకర్, గౌరి శంకర్, గోపాల్‌రెడ్డి, గంగి స్వామి, సురేష్, గంధ్యాడపు శంకర్, జంగం రాజు, నుస్రత్, కోట లింగం, దిశెట్టి రాజశేఖర్, అజ్మీర భాస్కర్‌లతో పాటు పలువురు నాయకులు రైతులు పాల్గొన్నారు.





# దివ్యాంగులకు దుప్పట్ల పంపిణీ చేసిన బ్రాహ్మణ సంఘం నాయకులు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని సాయి మానసిక దివ్యాంగుల విద్యార్థులకు ప్రత్యేక పాఠశాలలో ఉమ్మడి వరంగల్ జిల్లా బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సెల్పూరు గ్రామ వాస్తవ్య కృష్ణమూర్తి శర్మ ఆధ్వర్యంలో 30మంది మానసిక దివ్యాంగ విద్యార్థులకు దుప్పట్లు, టూత్ బ్రష్‌లు, సబ్బులు, స్వీట్లు, పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కృష్ణమూర్తి మాట్లాడుతూ ఈ ఆశ్రమాన్ని సందర్శించడం చాలా ఆనందంగా ఉందని, నరుల సేవయే నారాయణుని సేవగా వికలాంగుల సేవయే విశ్వ మానవ సేవగా భావించాలని అనేక మంది దాతలు ఈ ఆశ్రమాన్ని సందర్శించి, తమ దాతృత్వాన్ని చాటుకోవాలని ఆయన అన్నారు. తమ వంతున సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తాని సంఘం అధ్యక్షులు కృష్ణమూర్తి



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదిత్యశర్మ పరాంకుశం కృష్ణస్వామి, పాఠశాల వ్యవస్థాపకులు బుచ్చిరాములు, సిబ్బంది, పేరెంట్స్ కమిటీ సభ్యులు పలువురు పాల్గొన్నారు.




# అగ్ని బాధితులను ఆదుకున్న సామాజిక కార్యకర్త వెంకట్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:



హుజురాబాద్ పట్టణ నడిబొడ్డున అంబేద్కర్ చౌరస్తాలో గల పాపారావు బొంద వద్ద అగ్ని ప్రమాదం ఇటీవల జరిగిన విషయం విధితమే. ప్రమాదానికి గురైనా చిరు వ్యాపారుల సముదాయాన్ని పరిశీలించి తక్షణ సాయంగా వారికి 31 మందికి ఒక్కొక్కరికి 5వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయంను ప్రముఖ సామాజికవేత్త హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామానికి చెందిన సబ్బని వెంకట్ అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ.... ఇలాంటి సంఘటనలు చిరు వ్యాపారులు నష్టపోయిన విధానాన్ని చూసి తాను చలించి పోయానని, నా వంతు సహాయంగా 31 మందికి ఒక్కొక్కరికి 5వేల రూపాయలను అందజేయడం జరిగిందని అన్నారు. ఇకముందు వారికి ఎలాంటి సమస్యలు న్న ఉన్న వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళే విధంగా ప్రభుత్వ పెద్దలతో మాట్లాడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌పిఎస్ జిల్లా కో కన్వీనర్ చిలకమారి శ్రీనివాస్, హుజురాబాద్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు సంగెం సత్యనారాయణ, స్థానిక కౌన్సిలర్లు కేసిరెడ్డి లావణ్య, కొండ్ర నరేష్, రజక సంఘం నాయకులు కొలిపాక శంకర్, వివిధ గ్రామాల నుండి వెంకట్ అభిమానులు పాల్గొన్నారు.

# రైతుల రుణమాఫీ చారిత్రాత్మక విజయం

### ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులను సన్మానించిన తుమ్మెటి

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:



గురువారం రైతు రుణమాఫీ చేసినందుకు రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మెటి సమ్మిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా తుమ్మటి మాట్లాడుతూ.... రాహుల్ గాంధీ నాయకత్వంలో 2004 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేశారని, అదే విధంగా రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ మాట ఇవ్వడం జరిగిందని, గురువారం సిఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, క్యాబినేట్ మంత్రులు ఇచ్చిన మాట నిలబెట్టుకొని భారతదేశ చరిత్రలో ఇంత పెద్ద మొత్తంలో రైతు రుణమాఫీ చేసింది ఏకైక తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో రుణమాఫీ కోసం రైతులను నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేసిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వడ్డీతో సహా సుమారు 12 లక్షల మంది రైతులకు 7వేల కోట్ల రుణాలు చెల్లించడం ఆనందకర విషయం అని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా రైతుల వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలోనే మిగతా రుణమాఫీ కూడా చేయడం జరుగుతుందని తెలిపారు.

# మినీ వాటర్ ట్యాంక్ ను ప్రారంభించిన వొడితల ప్రణవ్

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలంలో స్మశాన వాటికలో కొద్దిరోజుల క్రితం కూలిపోయిన పాత వాటర్ ట్యాంక్ స్థానంలో దాదాపు 28వేలతో నిర్మించిన వాటర్ ట్యాంక్ ను హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ప్రారంభించారు. స్థానిక నాయకులు, వాలంటీర్ల సహకారంతో కొత్త ట్యాంక్ ను నిర్మించగా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎర్రగుళ్ళ అశోక్ స్మారకార్థం నిర్మించిన మినీ వాటర్ ట్యాంక్ కోసం మిత్రులు తమ సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయమని అన్నారు. ఈ నిర్మాణం శ్రీ గణేష్ భక్త మండల్ నేతృత్వంలోని స్థానికులు, కాంగ్రెస్ పార్టీ సంయుక్త ప్రయత్నం అని, ఈ ట్యాంకుతో కమలాపూర్ మండలం, పరిసర ప్రాంతాల వాసులకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ భక్త భజన మండలి సభ్యులు వైనాల సుభాష్, ఆడెపు శ్రీకాంత్, కొలిపాక నాగరాజు, జక్కు రాజు, పచ్చిమట్ల బిక్షపతి, సతీష్, కుమారస్వామి, చిట్టోజి వెంకటేష్, రాజ్ కుమార్, పవన్, శ్రీను, గొట్టె రాజశేఖర్, పబ్బు శ్రీనివాస్, గూడెల్లి కుమారస్వామి, జక్కు సాయి, బొప్ప శివ శంకర్, కమలాపూర్ మండల కాంగ్రెస్ సీనియర్

# కాల్వశ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సీపీ

### బాధితులకు పోలీస్ అండగా ఉంటూ,సత్వర న్యాయం చేస్తామనే నమ్మకం,భరోసా కలిగించాలి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ను గురువారం సందర్శించారు. పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు,నిర్వహిస్తున్న పనితీరు,వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషణ్ పరిధి బౌగోలిక పరిస్థితులు,ముఖ్యమైన ప్రదేశాలు,ఈ ప్రాంతంలోని మావోయిస్టుల,వారి కుటుంబ వివరాలు,పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే,వాటిని ఏవిధంగా నియంత్రణ చేయాలి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవరిస్తూ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని జాప్యం చేయకుండా పరిష్కరించాలన్నారు. బాధితులకు పోలీస్ అండగా ఉంటూ సత్వర న్యాయం చేస్తారనే నమ్మకం భరోసా కలిగించే విధంగా ప్రవర్తించాలన్నారు. పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు. లా అండ్ ఆర్డర్ సమస్యలపై,పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు తెలుసుకొని త్వరితగతికన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పోలీస్ స్టేషన్ పరిధిలో విసబుల్ పోలీసింగ్ నిర్వహించాలని,బీట్లు,పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రణ చేయ్యాలని ఆదేశాలు జారి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్,పెద్దపల్లి ఏసీపీ జి,కృష్ణ,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు,సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి,కాల్వశ్రీరాంపూర్ ఎస్ఐ ఓంకార్‌యాదవ్‌లు ఉన్నారు.

# ఘనంగా రైతు పండగ ఉత్సవాలు

జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండల కేంద్రంలో గురువారం రోజున రైతు పండగ ఉత్సవాలను ఘనంగా నిర్వర్తించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి,ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి,కాంగ్రెస్ నాయకులు ఆనందోత్సాహాల మధ్య బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గండు సంజీవ్ మాట్లాడుతూ రైతు సంక్షేమం కోరుకునేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అని,ఏకదాటిగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అని అన్నారు. గత ప్రభుత్వాలు వరి వేస్తు ఉరి అని అన్నారు. రైతు అంటే దండగ అని అన్నారు.గురువారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులు అంటే ఒక పెద్ద పండగ అని,ఏకదాటి రుణమాఫీ చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కి,ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకి,పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణారావు కి రైతుల పక్షాన,కాంగ్రెస్ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోట్ల వెంకటేష్,బండి స్వామి, సిరికొండ కొమురయ్య, మానుమండ్ల శ్రీనివాస్,ఫకీర్ మహమ్మద్,అడవాల తిరుపతి,కొమ్మ పోచాలు,చిదురు శ్రీనివాస్,పోట్యాల శంకరయ్య,గాగిరెడ్డి దేవేందర్‌రెడ్డి,కందుకూరి అంజయ్య, ఈర్ల స్వామి,దాడి కుమార్,పెసర స్వామి,సోల్లు శ్యామ్,తదితరులు పాల్గొన్నారు.



# చెడు అలవాట్లకు బానిసలైతే భవిష్యత్ నాశనం

**- గోదావరిఖని ఎసిపి మడత రమేష్**

**- గంజాయి, మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన**

*పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.*

చెడు అలవాట్లకు బానిసలైతే భవిష్యత్ నాశనం అవుతుందని గోదావరిఖని ఎసిపి మడత రమేష్ అన్నారు. తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ ఉత్తర్వుల ప్రకారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఆదేశాల మేరకు రామగుండం కమిషనరేట్ పరిధిలో ప్రతి నెల మూడవ బుధవారం యాంటి నార్కోటిక్ అవైర్నెస్ డే కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీకాకతీయ జూనియర్ కాలేజీలో గంజాయి, మాదక ద్రవ్యాల వాడకం, వాటి వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాన్ని గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ఇంద్రసేనా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు గంజాయి, మాదక ద్రవ్యాలకు, సిగరేట్, గుట్కా, ఆల్కహాల్ వంటిచెడు అలవాట్లకు ఆకర్షితులు కావద్దని, వాటికి ఆకర్షితులు అయి జీవితం నాశనం చేసుకోవద్దని చెప్పారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించి, ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 400 మంది కళాశాల విద్యార్థులు, లెక్చరర్స్ పాల్గొన్నారు.




# మంత్రుల పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*

నేడు పొత్కపల్లి, కాల్వశ్రీరాంపూర్ మండలాల పరిధిలోని కొలనూర్, పెద్దరాత్‌పల్లి, కాల్వ శ్రీరాంపూర్ ప్రాంతాల్లో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్ పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. సిపి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి డిసిపి చేతనతో కలిసి హెలీప్యాడ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం, పాలం ఆయిల్ ఫ్యాక్టరీ ఫౌండేషన్ స్టోన్ ప్రాంతం, రెడ్డి ఫంక్షన్ హాల్‌లోని పబ్లిక్ మీటింగ్ ప్రాంతాలను పరిశీలించి, పోలీసు అధికారులతో బందోబస్తు ఏర్పాట్లపై సమీక్షించి, అధికారులకు హెలిప్యాడ్,చ పబ్లిక్ మీటింగ్, శిలా ఫలకాల ప్రారంభోత్సవాల వద్ద ఉండే పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్య అతిథులు వెళ్లే మార్గంలో ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు భద్రతాపరమైన ఆదేశాలు, సలహాలు, సూచనలు ఇచ్చారు.





# సరదా కోసం అలవాటుపడితే జీవితం నాశనం

**- గోదావరిఖని టూటౌన్ సిఐ ఎన్.ప్రసాద రావు**

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*

విద్యార్థులు, యువత సరదా కోసం చెడు వ్యసనాలకు అలవాటు పడితే మానసికంగా, ఆరోగ్యపరంగా నష్టపోతూ జీవితాలను చిన్నాభిన్నం చేసుకున్నవారు అవుతారని గోదావరిఖని టూటౌన్ సిఐ ఎన్.ప్రసాద రావు అన్నారు. గురువారం స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో విద్యార్థులకు గంజాయి మత్తు పదార్థాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. యువత దేశ భవితని, యువత ఆరోగ్యంగా ఉంటేనే దేశం బాగుంటుందని చెప్పారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు విద్యార్థులకు ఈ సందర్భంగా సిఐ వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.



## యాదవ మహాసభ కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయండి

**జిల్లా ప్రధాన కార్యదర్శి ఉడుత పర్వతాలు**

*రామగిరి-ప్రభాతవార్త :*

అఖిల భారత యాదవ మహాసభ రామగిరి మండల కార్యవర్గ సమావేశం ఈనెల 21వ తేదీ ఆదివారం ఉదయం మండల కేంద్రంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉడుత పర్వతాలుయాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇట్టి సమావేశం అనంతరం మండల కమిటీలు మరియు యూత్ కమిటీ ఎన్నికలు నిర్వహించబడునని తెలిపారు. అదేవిధంగా ఈసమావేశానికి జిల్లా మరియు రాష్ట్ర స్థాయి నాయకులు హాజరవుతారని తెలిపారు. కాబట్టి ఇట్టి సమావేశానికి యాదవ కులబాంధవులు ప్రతి ఒక్కరు పేరుపేరునా సకాలంలో అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయగలరని ఆయన కోరారు.


అఖిల భారత యాదవ మహాసభ

పత్రికా ప్రకటన

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# పెద్దపల్లి వార్త

## ఆయుర్వేద వైద్య శిబిరం

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*

మాతా రిసెర్చ్ ఇన్స్‌ట్యూట్ ఆఫ్ ఆయుర్వేద సౌజన్యంతో రేపు శనివారం యైటింక్లయిన్‌కాలనీలోని సిఇఆర్ క్లబ్‌లో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సిఇఆర్ క్లబ్‌లో ఆయుర్వేద నిపుణులు డాక్టర్ విశ్వనాథ మహర్షి ఉచిత వైద్య పరీక్షలు చేయనున్నారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర గ్రామాల ప్రజలు ఆయుర్వేద వైద్య శిబిరంను వినియోగించుకోవాలని సూచించారు.



## ఇద్దరు కార్మికులను మింగిన అధికారులకు ఏ కార్డులు ఇస్తారు

**- సింగరేణి యాజమాన్యాన్ని నిలదీసిన బిఆర్ఎస్ పార్టీ నేత కౌశిక హరి**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

సింగరేణి కాలరీస్ సంస్థ రామగుండం డివిజన్ 3, ఓసిపి 2 క్వారీలో జరిగిన ప్రమాదానికి బాధ్యులైన అధికారులకు ఏ రంగు కార్డులు ఇస్తారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సంఘం అధ్యక్షుడు కౌశిక హరి ప్రశ్నించారు. గురువారం మృతుల పార్థివ దేహాలను సందర్శించి, మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు చట్ట ప్రకారం రావాల్సిన నష్టపరిహారం చెల్లించి, ఇతర సౌకర్యాలు మాత్రమే అమలు చేసి చేతులు దులుపుకోవడం కాదని అన్నారు. సింగరేణి ఉన్నతాధికారులు ఈ ఇద్దరు కార్మికుల ప్రమాదానికి కారకులకు ఏ రంగు కార్డులు కేటాయించి, ఏ విధమైన చర్యలు తీసుకుంటారో కార్మిక వర్గం అత్యంత ఆసక్తిగా చూస్తున్నారని ఆయన అన్నారు. సింగరేణి ఛైర్మన్ బలరాం ఈ విషయంలో అధికారులపై తీసుకోబోయే చర్యలను పట్టి తమ పోరాటం ఉంటుందని కౌశిక హరి తెలిపారు. కార్మికులను వేధింపులకు గురి చేస్తున్న ఎల్లో, రెడ్ కార్డులు ఇంకా రంగులను ప్రవేశ పెట్టి ఛైర్మన్ ఇద్దరు కార్మికులు ప్రమాదంలో మృతి చెందితే సంతాపం ప్రకటించి, ఊరుకుంటారో, ఈ సారికార్మికులు, కార్మిక సంఘాల నాయకులు గమనిస్తున్నారని ఆయన యాజమాన్యాన్ని హెచ్చరించారు. అలాగే సింగరేణి సంస్థలో గెలుపొందిన గుర్తింపు సంఘం, ప్రాతినిధ్యం వహించే సంఘాలు ఏ విధంగా స్పందిస్తాయని కూడా కార్మికులు చూస్తున్నారని ఆయన అన్నారు. ఈ ప్రమాదానికి కారకులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేసి, డిజిఎంఎస్ వారిచే సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.



# విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

**- ఎక్సైజ్ సిఐ ఏ అశోక్ కుమార్**

చొప్పదండి ప్రభాతవార్త:

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటే మంచి భవిష్యత్తు సిద్ధిస్తుందని కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ సిఐ ఏ అశోక్‌కుమార్ అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గంజాయి వద్దు ఆరోగ్యం ముద్దు అనే అంశంపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశలో చెడు అలవాట్లు ఉండడం వలన వారి జీవితంలో ఎన్నో సంఘటనలు చోటు చేసుకుని జైలుపాలు అవుతున్నారని అన్నారు. గంజాయి మత్తు పదార్థాలను తీసుకోవడం వలన వారి ఆరోగ్యం నశించిపోతుందని అన్నారు. దాని వలన అనారోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతాయని తెలిపారు.మత్తు పదార్థాలను సేవించి పట్టుబడిన వారికి ఆరునెలల నుండి 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధిస్తారని విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థి సన్మార్గంలో ప్రయాణించి తల్లిదండ్రులకు చదువు చెప్పిన గురువులకు కీర్తిని గడించి పెట్టాలని సూచించారు. యువకులు చెడు వ్యసనాలకు బానిసై వారి



బతుకును నాశనం చేసుకోవద్దని సూచించారు. యువత ఏదో ఒక పనిలో నిమగ్నమై ఆర్థిక స్వావలంబనలో విజయాన్ని సాధించుకోవాలని సూచించారు. విద్యార్థులు నిర్దిష్ట ప్రణాళికను ఏర్పాటు చేసుకుని విద్యా రంగంలో రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతోమత్తు పానీయాలను సేవించమని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై లక్ష్మణ్, హెడ్‌కానిస్టేబుల్ భూమయ్య, కానిస్టేబుళ్లు అశోక్, అనిల్, స్వప్న, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

చొప్పదండి ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఊరట కలిగించేలా గతంలో ఇచ్చిన హామీ మేరకు గురువారం సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష రూపాయల వరకు ఉన్న వ్యవసాయ రుణాలను చెల్లించడానికి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా మండల కాంగ్రెస్ నేతలు మండలకేంద్రంలోని అంబెద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి రెవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మెడిపల్లి సత్యం చిత్రపటాలకు క్షీరాబిషేకం చేశారు.అనంతరం టపాకాయలు కాల్చి స్వీట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేయడంతో పాటు ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతు రుణమాఫీ ప్రక్రియను మాట ఇచ్చిన దానికన్నా ముందే లక్ష లోపు వ్యవసాయ రుణాలను మాఫీ ప్రక్రియ అమలు చేయడం చూస్తుంటే రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చూపిస్తుందన్నారు. త్వరలోనే మిగిలిన రైతుల ఖాతాల్లో కూడా డబ్బులు జమ అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండలశాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణశాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతిగౌడ్, కౌన్సిలర్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పురం రాజేశం, నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కునమల్ల రాజశేఖర్, ఆకుల సురేష్, తోడేటి విద్యా సాగర్, కడారి శంకర్, మావురం రాములు, నిట్టు వేణు, ఎండి షఫిక్ రహ్మాన్‌పాషా, పలువురు కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.



# చొప్పదండి వార్త

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని సంతోష్‌నగర్‌కు చెందిన బుర్ర రాజు అనారోగ్యంతో మృతి చెందగా సంతోష్‌నగర్ యువజన సంఘం సభ్యులు 5600 రూపాయలను ఆర్థిక సహయం అందజేశారు. ఈ సందర్భంగా యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన బుర్ర రాజు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని వార్డులోని యువకులందరూ ఇచ్చిన విరాళాలతో 5600 రూపాయలను రాజు కుటుంబానికి అందించామని తెలిపారు. రాజు కుటుంబాన్ని ఆదుకోవడానికి దాతలు ముందుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీకట్ల గంగరాజు, పిట్టల రాజు, చీకట్ల కనకరాజు, ఉత్తర్లశ్రీనివాస్, బీనవేణి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల రుణమాఫీతో గంగాధరలో సంబరాలు

గంగాధర ప్రభాతవార్త



తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగ తీసుకున్న రుణమాఫీ పథకాన్ని గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష రూపాయల వరకు రైతుల ఖాతాలలో జమ చేయడంతో గంగాధర మండల కేంద్రంలో కాంగ్రేస్ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలభిశేకం చేశారు. రైతులకు స్వీట్లు పంపిణి చేశారు. ఈసందర్భంగా కాంగ్రేస్ పార్టి మండలాధ్యక్షుడు పురుమల్ల మనోహర్ మాట్లాడుతూ కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పక్కా అమలు చేస్తుందని అన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర మండలం సీనియర్ కాంగ్రేస్ నాయకులు,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

# మంత్రుల పర్యటనను విజయవంతం చేయండి

**- డిసిసి ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం**

ముత్తారం, ప్రభాతవార్త.

కాల్వశ్రీరాంపూర్ మండలం పెద్దరాతిపల్లి గ్రామంలో నిర్మించిన తిరుమల ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ శంకుస్థాపనకు నేడు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ రానున్నారని, మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని డిసిసి ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం ఒక ప్రకటనలో తెలిపారు. ముత్తారం మండలంలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# రైతురుణమాఫీ సంబరాలు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి గతంలో ఎలక్షన్ల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల వరకు రుణామాఫీ చేస్తామని సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న రైతు వేదిక లో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారాయ్యగౌడ్,మండల పార్టీ అధ్యక్షులు గాజవేణి సదయ్య,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రుల పర్యటన సందర్భంగా ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు

**- హెలిప్యాడ్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం ,మీటింగ్ ప్రాంతాల పరిశీలన**



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** కాల్వశ్రీరాంపూర్ మండల పరిధిలోని పెద్దరాతుపల్లి,కాల్వశ్రీరాంపూర్ శుక్రవారం రాష్ట్ర మంత్రులు డి.శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,పొన్నం ప్రభాకర్ పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీఎం శ్రీనివాస్ ఎపిఎస్,(ఐజి) తెలిపారు. సీపీ పెద్దపల్లి కలెక్టర్ శ్రీ శ్రీహర్ష,పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్‌తో కలిసి హెలిప్యాడ్,ప్రథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం,పాలం ఆయిల్ ఫ్యాక్టరీ ఫౌండేషన్ స్టోన్ ప్రాంతం,రెడ్డి ఫంక్షన్ హాల్‌లోని పబ్లిక్ మీటింగ్ ప్రాంతాల పరిశీలించి పోలీస్ అధికారులతో బందోబస్తు ఏర్పాటు లపై సమీక్షించి అధికారులకు హెలిప్యాడ్,పబ్లిక్ మీటింగ్,శీల పలకాల ప్రారంభోత్స వాల వద్ద ఉండే పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి అక్కడి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యఅతిథులు వెళ్లే మార్గంలో ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు భద్రతాపరమైన ఆదేశాలు,సలహాలు సూచనలు ఇచ్చారు.

# రైతుల రుణమాఫీపై సైబర్ నేరస్తుల నిఘా తస్మాత్ జాగ్రత్త

గంగాధర ప్రభాతవార్త

తెలంగాణా ప్రభుత్వం చేపట్టిన రైతు రుణ మాఫీ నేపథ్యంలో కొందరు సైబర్ నేరస్తులు ఏదో బ్యాంకు పేరట వాట్సాప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు,ఫోటోతో లోగో తయారు చేసి యాప్‌లో ఎపికే ఫైల్ పంపిస్తున్నట్లు గంగాధర ఎసై కిరణ్‌రెడ్డి తెలిపారు.యాప్‌ను అక్సెప్ట్ చేస్తే వాట్సయాప్ వాళ్ళ నియంత్రణలోనికి వెళ్తుందని అన్నారు.అలాగే మన కాంటాక్ట్‌లో ఉన్న ప్రతి ఒక్కరికి మెస్సేజ్ వెళ్తుందరి అన్నారు.సైబర్ నేరగాళ్ల ద్వారా ఎపికే ఫైల్ వస్తే ఓపేన్ చేయవద్దని సూచించారు.ఏదైనా నేరానికి గురైతే వెంటనే 1930 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

# గంజాయి, మత్తు పదార్థాలను తరమి కొట్టడంలో ప్రతి విద్యార్థులు భాగస్వామ్యం కావాలి

**-- ధైర్యంగా మహిళలు, యువతులు ముందుకు వస్తేనే వేధింపుల నుండి బయటపడతారు**

**-- వేములవాడ ఏఎస్‌పి శేషాద్రిని రెడ్డి**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

గంజాయి, మత్తు పదార్థాలను తరమి కొట్టడంలో ప్రతి విద్యార్థులు భాగస్వామ్యం కావాలని వేములవాడ ఏఎస్‌పి శేషాద్రిని రెడ్డి పేర్కొన్నారు. జిల్లా ఎస్‌పి అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు వేములవాడ పట్టణ పరిధిలోని స్థానిక ఫంక్షన్ హాల్ లో మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాలపై అవగాహన చేయడంతో పాటు మహిళ రక్షణ, చట్టాలపై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించి సే నో టూ డ్రగ్స్ కి సంబంధించిన పోస్టర్ ని వేములవాడ ఏఎస్‌పి శేషాద్రిని రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఎస్‌పి మాట్లాడుతూ... యువత, విద్యార్థులు, మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని అన్నారు. మత్తు పదార్థాలకు మానసికంగా బానిస కావడం ద్వారా అనుకోకుండా నేరాలు చేసే అవకాశం ఉంటుందని, యువత, విద్యార్థులు గంజాయి, మత్తు పదార్థాలను తరిమికొట్టడంలో భాగస్వామ్యం కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి గురించిన సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు గాని, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ 8712656392 లేదా డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని అందులో భాగంగా జిల్లాలోని విద్యార్థులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో యాంటీ డ్రగ్స్ క్లబ్స్ ఏర్పాటు చేసి జిల్లాలోని అన్ని పాఠశాలల్లో, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మహిళలు, విద్యార్థినులు వేధింపుల నుండి బయట పడేందుకు ధైర్యంగా ముందుకు వెళ్ళడమే మార్గామని, విద్యార్థినీలు పోకీరీల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వేధింపులకు సంబంధించి ఏదైనా చిన్న సంఘటన జరిగిన వెంటనే ఇంట్లో తల్లిదండ్రులకు గాని, టీచర్స్ కు గాని తెలియజేయాలని, ఎవరైనా తమ పట్ల చిన్న తప్పు చేసేందుకు ప్రయత్నిస్తున్న ముందుగానే గుర్తించి అలాంటి వారిని దూరంగా ఉంచాలని అన్నారు. జిల్లాలో మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ఏర్పాటు చేసిన షీ టీమ్ విద్యాసంస్థలు, బస్టాండ్ లు, మహిళలు పని చేసే ప్రాంతాల్లో, బహిరంగ ప్రదేశాల్లో, మఫ్టీలో డ్రెస్ లలో నిరంతరం పోకీరీల పై నిఘా ఉంచుతూ మహిళా చట్టాలపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్ళేటప్పుడు, పనిచేసే ప్రదేశాల్లో అవహేళనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 కు ఫిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నార్కోటిక్ డిఎస్‌పి ఉపేందర్, సిఐ వీరప్రసాద్, ప్రిన్సిపాల్ వేణుగోపాల్, ఎస్ఐ అంజయ్య, షీ టీం ఏఎస్ఐ ప్రమీల, షీ టీమ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





# సర్వే నెంబర్ 629 లో ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడాలి

**-- ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా**

**-- ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు రేణిగుంట్ల సాగర్**

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని 629 లో గల 6 ఎకరాల ప్రభుత్వ భూమిని కొంత మంది ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకున్నారని, వారి నుండి ప్రభుత్వ భూమిని కాపాడాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు రేణిగుంట్ల సాగర్ అన్నారు. గురువారం స్థానిక గాంధీ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా, ఆందోళన, నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ... నివేశన స్థలాలు లేని నిరుపేదలు కనీసం 60 గజాల స్థలాన్ని కావాలని ఎన్నో ఏళ్ళుగా ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరుగుతూ దరఖాస్తులు పెట్టినప్పటికి స్పందించని ప్రభుత్వ అధికారులు ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నప్పటికి స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. వెంటనే ప్రభుత్వ అధికారులు కబ్జాకు గురైన ఆరు ఎకరాల భూమిని అర్హులైన నిరుపేదలకు పంచాలని ఆయన డిమాండ్ చేశారు. లేని యెడల ఈ ఉద్యమాన్ని ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ విజయకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు మారపల్లి శ్రీనివాస్ మాదిగ, వర్దపల్లి తిరుపతి మాదిగ, ఖండే మహేందర్ మాదిగ, జూపాక సమ్మయ్య మాదిగ, శివ మాదిగ, మైస సాంబయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ముత్యంపేటలో అంగన్‌వాడీ బడిబాట ర్యాలీ

మల్యాల, ప్రభాత వార్త:

శ్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ అమ్మ మాట బడి బాట కార్యక్రమం సందర్భంగా గురువారం మండలంలోని ముత్యంపేటలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మూడేళ్ళ లోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ పవిత్ర, ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ రాజయ్య, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు తో పాటు అంగన్‌వాడీ టీచర్లు శోభ, గంగా, శారద, పద్మ, మమత, శారద పాల్గొన్నారు.



వేములవాడ వార్త

# కొండగట్టు అంజన్న ను దర్శించుకున్న కోరుట్ల ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని



గురువారం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాంప్రదాయ రీతిలో ఆయనకు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెంట్ శ్రీనివాస శర్మ, అర్చకులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవు

## సిరిసిల్ల డిఎస్పి చంద్రశేఖర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

సోషల్ మీడియాలో వైరల్ కావడానికి నిషేధిత ఆయుధాలతో వాహనలపై ప్రమాదకర విన్యాసాలతో రీల్స్, మీడియోలు,ఫోటోలు పేరుతో చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిరిసిల్ల డిఎస్పి చంద్రశేఖర్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని సోషల్ మీడియాపై పోలీస్ నజర్ 24 గంటలు ఉంటుందని తెలిపారు. కొంత మంది యువకులు వైరల్ కావ డానికి వివిధ సందర్భాలలో సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలుగ చేసేలా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ నిషేధిత ఆయుధాల చేత పట్టుకొని



వీడియోతలు ఫోటోలు తీసి య్యూటుబ్, ఇన్‌స్టాగ్రాం, ఫేస్‌బుక్ సోషల్ మీడియాలో వైరల్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.సిరిసిల్ల పట్టణంలో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. వ్యక్తి వద్ద నుండి ద్విచక్ర వాహనం ,కత్తి,స్వాదీనం చేసుకొని రిమాండ్ తరలించడం జరిగిందని తెలిపారు.

# తనుగులలో సిఎం రేవంత్ రెడ్డి, భట్టి, పొన్నం చిత్రపటాలకు పాలాభిషేకం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతు రుణాలను మాఫీ చేసిన సందర్భంగా గురువారం జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలో సిఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ చిత్రపటాలకు రైతులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఆగస్టు 15 లోగా రైతులకు సంబంధించిన రెండు లక్షల రుణమాఫీని చేసి చూపుతామని సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు మొదటి విడతలో లక్ష రూపాయల లోపు రుణాలను మాఫీ చేయడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన

### - రైతు రుణ మాఫీ చారిత్రాత్మక నిర్ణయం
### - దుద్దిళ్ల శ్రీనుబాబు

మంథని - ప్రభాతవార్త

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందని రైతులకు రుణమాఫీ ప్రకటించి దానిని అమలు చేసిన రైతు పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీని అమలు చేయటంతో మంథని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బాగంగా వరంగల్ డిక్లరేషన్‌లో రాహుల్‌గాంధీ సమక్షంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మానిఫెస్టో కమిటి చైర్మన్ శ్రీధర్‌బాబు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రూ.2లక్షల మేరకు రుణమాఫీచేస్తామని ప్రకటించి నేడు అధికారంలోకి వచ్చిన 6నెలల్లోనే రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. దేశంలోనే ఒకేసారి రుణ మాఫీ చేయటం చారిత్రాత్మక నిర్ణయమని ఆగస్టు 15లోగా రూ.2లక్షల రుణ మాఫీ జరుగుతుందని ఆయన అన్నారు. రైతులు ఆర్థికంగా ఎదగాలని భావించి రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తిగా ఆనాడే మానిఫెస్టో కమిటి చైర్మన్ శ్రీధర్‌బాబు రైతులకు రూ.2లక్షల రుణ మాఫీ అంశాన్ని మానిఫెస్టోలో పొందుపరిచాడన్నారు. ప్రస్తుతం రాష్ట్రం అప్పుల్లో ఉండికూడ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రానున్న రోజుల్లో 6గ్యారెంటీ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయటంతో పాటు మరిన్ని సంక్షేమ పతకాలను అమలు చేస్తుందని ఆయన అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ అధ్యర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమసురేష్‌రెడ్డి, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ సీపతి బానయ్య, మాజీ ఎంపిపి కొండ శంకర్, బిసిసెల్ మండల అధ్యక్షుడు అయిలి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు పర స్వేన మోహన్‌యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఆజీంఖాన్, శ్రీరంభట్ల సంతోషిణి, ఆకుల కిరణ్, కాంగ్రెస్ నాయకులు తోకల మల్లేశ్, మెండే రాజయ్య, రావికంటి సతీష్, నక్క శంకర్, పెంటరి రాజు, జాగరి సదానందం, మార్కాక నిహారిక, లైశెట్టి రజిత, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, ఆర్ల నాగరాజు, ఆరెల్లి కిరణ్‌గౌడ్ పాల్గొన్నారు.





## రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

### - రైతు రుణమాఫీతో తీరిన రైతుల ఆర్థిక కష్టాలు
### - జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి

మంథని - ప్రభాతవార్త

దేశంలో ఎక్కడలేని విధంగా ఒకేసారి రైతురుణమాఫీని అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా నిలిచిందని రైతు రుణమాఫీ ద్వారా రాష్ట్రంలోని రైతుల ఆర్థిక కష్టాలు తొలిగిపోయాయని కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు శ్రీనుబాబుతో కలిసి ఆయన మంథనిలో రుణమాఫీ సంబరాల్లో పాల్గొని ఎడ్లబండ్లపైన శ్రీనుబాబుతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రస్తుత ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు మానిఫెస్టో చైర్మన్‌గా ఉండి రైతులకు రూ.2లక్షల రుణ మాఫీని చేస్తామని మానిఫెస్టోలో పొందుపర్చి నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత దానిని అమలు చేయించటంలో ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు కీలక పాత్ర పోషించాడని ఆయన అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10సంవత్సరాలు అధికారంలో ఉండి కూడ రైతులను ఏనాడు పట్టించుకోలేదని రుణమాఫీ ఊసేత్తలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రూ.2లక్షల రుణమాఫీ చేసిందన్నారు. ఈ రుణ మాఫీతో రాష్ట్రంలోని రైతులందరు సంతోషంగా ఉన్నారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి పెద్దపల్లి జిల్లా రైతుల పక్షాన ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమసురేష్‌రెడ్డి, వైస్ చైర్మన్ సీపతి బానయ్య, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ ఎంపిపి కొండ శంకర్, మాజీ మార్కెట్ కమిటీచైర్మన్లు ఆజీంఖాన్, సంతోషిణి, ఆకుల కిరణ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## కట్టమైసమ్మ బోనాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణంలోని దొంతువాడలోని నాయి బ్రాహ్మణవీదిలోని కట్టమైసమ్మ బోనాల్లో గురువారం మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమసురేష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమసురేష్‌రెడ్డి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నాయిబ్రాహ్మణ మహిళలు చైర్‌పర్సన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు మంథని సురేష్, మంథని సతీష్, వేణు, లక్ష్మణ్, విష్ణుభక్తుల రఘు, హరీష్, బాను తదితరులు పాల్గొన్నారు.



# మంథని వార్త



## ఫోటో ఎక్స్ పోస్టర్‌ను ఆవిష్కరించిన శ్రీనుబాబు

మంథని - ప్రభాతవార్త

ఈనెల 26,27,28వ తేదీల్లో హైదరాబాద్‌లోని కెబిఆర్ కన్వెన్షన్‌లో జరుగు తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్ల పండుగ ఫోటో ఎక్స్ పోస్టర్‌ను



గురువారం రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు శ్రీనుబాబు ఆవిష్కరించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈపోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమసురేష్‌రెడ్డి, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ సీపతి బానయ్య, మాజీ ఎంపిపి కొండ శంకర్, అధ్యక్షుడు దండు రమేష్, ప్రధానకార్యదర్శి జెట్టి శంకర్, కోశాధికారి నాగెల్లి మహేష్, జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మిడి క్రాంతి, తూర్పాటి సత్యనారాయణ, అన్నం దేవేందర్, అంజిబాబు, సభ్యులు మిట్టపల్లి కిశోర్, రాజేందర్, సాగర్, రాజు, అఖిల్, శేఖర్, శైలేందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గుంజపడుగు రైతువేదిక వద్ద రైతుల సంబరాలు

మంథని రూరల్ - ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తూ నిదులు విడుదల చేయటం పట్ల మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని రైతు వేదిక వద్ద గురువారం రైతులు సంబరాలు చేసుకుని మంత్రి శ్రీధర్‌బాబు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. రైతు వేదిక వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్సులో వ్యవసాయధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న రైతులు ప్రజాప్రతినిధులు వీడియో కాన్ఫరెన్సు అనంతరం సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో అధికారంలోకి వచ్చిన కొద్దినెలల్లోనే ఏకకాలంలో రుణమాఫీ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడం చారిత్రాత్మక నిర్ణయమని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల రుణమాఫీకి ప్రస్తుతం 1లక్ష రుణమాఫీ చేసిందని ఆగస్టు 15నాటికి రెండ లక్షల రుణమాఫీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమసురేష్‌రెడ్డి, మాజీ ఎంపిపి కొండ శంకర్, మాజీ వైస్‌ఎంపిపి ఊదరిశంకర్, కాంగ్రెస్ నాయకులు శశిభూషణ్‌కాచే, ఆజీంఖాన్, ఊదరి లచ్చన్న, కదారి బాపు, కవిత, రమేష్, వ్యవసాయాధికారి భూక్య మోహన్ పాల్గొన్నారు.



# ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాటం కొనసాగిస్తాం

## -- సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి

**కమలాపూర్, ప్రభాత వార్త:**


బడుగు, బలహీన వర్గాలకు డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా) మండలం కమలాపూర్ యూనిట్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా గత రెండేళ్ళుగా సిపిఐ పార్టీ బడుగు, బలహీన వర్గాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం పోరాడుతోందని, కానీ గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలేదని, రాష్ట్రంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తోందని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం సమాజంలోని బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందించాలని డిమాండ్ చేసింది. కాంగ్రెస్ పార్టీ తమ డిమాండ్లను నెరవేర్చకుంటే సిపిఐ తమ నిరసనను మరింత ఉధృతం చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి హెచ్చరించారు. కేంద్రంలో కొనసాగుతున్న ఎన్డిఏ ప్రభుత్వం ఈ ప్రాంతంలో భారీ పరిశ్రమలను, నిరుద్యోగులకు ఉపాధి కల్పించుట, సంవత్సరానికి రెండుకోట్ల ఉద్యోగాలు కల్పిస్తానన్న ఎన్డిఏ ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం పై ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణిలోని బొగ్గు గనులను, ప్రైవేట్ గుత్తాదారులకు వేలం వేయకుండా సింగరేణి సంస్థలకు అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు సిపిఐ పోరాటాలు కొనసాగిస్తుందని హెచ్చరించారు. ఈ ధర్నాలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్, మండల కార్యదర్శి ధర్మల రామ్మూర్తి, నకిర్త ఓదెలు, బాలరాజు, శంకర్, లచ్చన్న, శిరీష తదితరులు పాల్గొన్నారు.



# మంత్రికి వినతి పత్రం సమర్పించిన నరేష్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో గల హౌసింగ్ బోర్డ్ కాలనీలోని వరద కాలువకు నిధులు కేటాయించాలని కోరుతూ గురువారం



హైదరాబాద్ లోని మినిస్టర్ క్వాటర్స్‌లో తెలంగాణ రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. జమ్మికుంట పట్టణంలోని 6వ వార్డులో వరద కాలువకు నిధులు అంచనా విలువ రూ. 53 లక్షలు కేటాయించాలని మంత్రిని శ్రీపతి నరేష్ కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

# వన మహోత్సవంలో భాగంగా ప్రతి గ్రామంలో 2000 - 5000 మొక్కలు నాటాలి

## -- మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

వన మహోత్సవంలో భాగంగా ప్రతి గ్రామంలో 2000 - 5000 మొక్కలు నాటాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు పేర్కొన్నారు. కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు మండలంలోని శ్రీరాములపల్లి, గూనిపర్తి, మాదన్నపేట గ్రామాలలో సానిటేషన్ వన మహోత్సవం, మంచినీటి సరఫరా, అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పనులు, మన ఊరు మన బడి మొదలగు పనులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీలో నిర్వహించవలసిన రిజిస్టర్ల ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ఉన్న డ్రైనేజీలు, రోడ్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ డ్రైనేజీల యందు బయోటిక్స్ స్ప్రే చేయాలని, గ్రామ కార్యదర్శులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల, మన ఊరు మన బడి కింద అనుమతి పొందిన పనులన్ని పూర్తి చేసి అట్టి రికార్డులన్ని సకాలంలో అందించాలని కోరారు. వర్షాకాలం దృష్ట్యా అంటువ్యాధులు ప్రబలకుండా ఉండటానికి మంచినీరు సరఫరా చేసేటప్పుడు సరైనా మోతాదులో బ్లీచింగ్ పౌడర్ కలపాలని, మంచినీటి సరఫరా చేసే ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. అదే విధంగా ప్రతి గ్రామంలో వన మహోత్సవం కింద కనీసం 2వేల నుండి 5వేల మొక్కలు పెంచాలని, రైతులకు పండ్ల తోటల పై అవగాహన కల్పించి ప్రతి గ్రామంలో కనీసం 5గురు రైతులు పండ్ల తోటలు పెంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, గ్రామంలోని అన్ని రోడ్లకు ఇరువైపులా తప్పనిసరిగా మొక్కలు నాటాలని సూచించారు. కనీసం వారానికి ఒకసారైనా అన్ని వాడలలో దోమల నివారణకు తప్పనిసరిగా ఫాగింగ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రైతు వేదికలో రైతు రుణమాఫీ సంబరాలు

**శంకరపట్నం, ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురువారం రుణమాఫీ అమలు చేసిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య



ఆధ్వర్యంలో మండల కేంద్రం అంబేద్కర్ విగ్రహం నుండి రైతు వేదిక వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి నేరుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రుణమాఫీ లాంఛనంగా ప్రారంభించి రైతులతో, లబ్ధిదారులతో ముఖాముఖిగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ శాఖ ఏవో శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పద్మ, మత్స్యగిరి స్వామి దేవాలయ చైర్మన్ ఉప్పుగల్లు మల్లారెడ్డి, మాయి సర్పంచ్ తుమ్మెటి రాజిరెడ్డి, గట్టు తిరుపతి, పాపిరెడ్డి, బండారు తిరుపతి, నాయకులు దుర్గపు తిరుపతి, జనగాం శ్రీనివాస్, కీసర వెంకటేష్, కోరం రాజ్ రెడ్డి, కల్లెపల్లి రాజయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# పార్క్ పనులను కమీషనర్ తో పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి రాజు

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**

వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఎంపిడివో ఆఫీస్ పక్కన నిర్మిస్తున్న పార్క్ పనులను గురువారం కమిషనర్ తో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో ఆఫీస్ పక్కన గల నిర్మిస్తున్న పార్కును సందర్శించిన క్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ... విటిడిఏ నిధులు 2 కోట్ల రూపాయలు వెచ్చించి మున్సిపల్ పర్యవేక్షణలో నిర్మిస్తున్న ఎంపిడివో ఆఫీస్ పక్కన గల పార్క్ పనులు దాదాపు 90 శాతం పూర్తయ్యాయని ప్రజలకు, పిల్లలకు, వాకర్స్ కు ఆహ్లాదకరంగా ఉండేందుకు గతంలో మూల వాగు పక్కన పార్క్‌ను నిర్మించకోవడం జరిగిందని, ప్రజలకు మరింత దగ్గరగా అందుబాటులో ఉండే విధంగా పట్టణం నడి ఒడ్డున ఎంపిడివో ఆఫీస్ పక్కన పార్క్‌ను ఏర్పాటు చేయాలని పాలకవర్గం తరపున గతంలో ఉన్న జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కి విన్నవించడంతో వారు అధికారులతో మాట్లాడి స్థలం, నిధులు మంజూరు చేయడంతో పట్టణంలోని ఎంపిడివో ఆఫీస్ పక్కన ప్రజలకు, పిల్లలకు, వాకర్స్ కు అందుబాటులో ఉండే విధంగా ఈ పార్క్‌ను నిర్మించుకోవడం జరిగిందని వారన్నారు. అతి త్వరలోనే మిగతా పనులు పూర్తయిన తర్వాత ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, ప్రజా ప్రతినిధులు, అధికారుల చేతుల మీదుగా పార్క్‌ను ప్రారంభం చేసుకోని అందుబాటులోకి రానున్నదని వారన్నారు.





# ఆషాడంలో గోరింటాకు సందడి



మొదటి పేజీ తరువాయి...

ఏరు దాటాల్సి వచ్చేవారు. ఈ కాలంలో కాళ్లూ, చేతులను తడపకుండా రోజుని దాటలేరు. అలాంటి సమయంలో చర్మవ్యాధులు రావడం, గోళ్ల దెబ్బతినడం సహజం, గోరింటాకు ఈ ఉపద్రవాన్ని కొన్ని రోజుల పాటు ఆపుతుంది. ఆషాడమాసం నాటికి గోరింట చెట్టు లేత ఆకులతో కళకళలాడుతూ ఉంటుంది. ఆ సమయంలో గోరింటాకు కోయడం వల్ల చెట్టుకు ఏమంత హానీ కలుగదు. పైగా లేత ఆకులతో చేతులు ఎర్రగా పండుతాయి. ఆషాడం నాటికి వాతావరణం ఒక్కసారిగా చల్లబడిపోతుంది. వాతావరణంలో ఆకస్మాత్తుగా వచ్చే ఈ మార్పు వల్ల శరీరంలో కఫసంబంధమైన దోషాలు ఏర్పడతాయి. గోరింటాకుకు ఒంట్లోని వేడిని తగ్గించే గుణం ఉంది. అలా బయటి వాతావరణానికి అనుగుణంగా మన శరీరాన్ని కూడా చల్లబరిచి దోషాల బారిన పడకుండా చేస్తుంది గోరింట. ఆషాడంలో కొత్తపెళ్లి కూతుళ్లు తమ పుట్టింటికి చేరుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఆ సమయంలో తమ చేతులకు పండించుకునే గోరింట. వారికి తమ సౌభాగ్యాన్ని గుర్తుచేస్తుంది. పుట్టింట ఉన్న మనసు, మెట్టినింట ఉన్న భర్త ఆరోగ్యాన్ని కాంక్షిస్తుంది. వేళ్లకి గోరింట పెట్టుకోవడం వల్ల కంటికి నదరుగానే కాకుండా గోళ్ల పెళుసుబారిపోకుండా గోరుచుట్టు వంటి వ్యాధులు రాకుండా ఉంటాయి.



ఆయుర్వేదం ప్రకారం గోరింట ఆకులే కాదు పూలు, వేళ్లు, బెరడు, విత్తనాలు అన్ని ఔషయుక్తాలే! గోరింట పొడిని మందుగా తీసుకోవడం, గోరింటతో కాచిన నూనెను వాడడం మన పెద్దల చిట్కా వైద్యంలో ఉన్నదే! కేవలం ఆషాడంలోనే కాదు. అట్లతద్దినాడు శుభకార్యాల సందర్భంలోనూ గోరింటాకు పెట్టుకోవడానికి పెద్దలు సూచిస్తూ ఉంటారు. అలా ఏడాదికి కొన్ని సార్లైనా గోరింట అందించే ఆరోగ్యాన్ని అందుకోవాల్సింది పెద్దల ఉద్దేశం కావచ్చు. జగిత్యాల పట్టణంలో గాయత్రి కిట్టి పార్టీ వారి ఆధ్వర్యంలో ఆషాడమాసం గోరింటాకు ఉత్సవాలు. ఆషాడంలో గోరింట పెట్టుకోమన్నారు కదా అని చాలా మంది ఎక్కడపడితే అక్కడ దొరికే కోన్‌ల మీద ఆధారపడుతూ ఉంటారు. గోరింట మన శరీరానికి తాకినప్పుడు అందులో ఉండే లాసోన్ అనే సహజమైన రసాయనం వల్ల ఎరుపు రంగు ఏర్పడుతుంది. కానీ చాలా రకాల కోన్‌లలో కృత్రిమంగా ఎరుపు రంగుని కలిగించే రసాయనాలు కలుపుతుంటారు. వీటివల్ల ఆరోగ్యం మాట అటుంచితే అలెర్జీలు ఏర్పడే ప్రమాదం కూడా ఉంది. కాబట్టి ఆషాడంలో పుష్కలంగా లభించే గోరింటాకుని వాడుకునేందుకే ప్రాధాన్యత మహిళలు ఎక్కువగా చూపుతుంటారు.

## పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** రైతు భరోసా స్కీంపై ప్రజాభిప్రాయ సేకరణకు రైతు భరోసా అమలుపై ఏర్పాటు చేసిన సబ్ కమిటీ బృందం శుక్రవారం పర్యటించనున్న నేపథ్యంలో అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఈ నేపథనంయలో సమావేశం జరగనున్న బొమ్మకల్ బైపాస్లఓని వీ కన్వెన్షన్ హాల్‌లో చేపట్టిన ఏర్పాట్లను గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. వేదిక వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు తగిన సూచనలు చేశారు. సమావేశానికి హాజరుకానున్న రైతులు, రైతు ప్రతినిధులు, ప్రజాప్రతినిధులకు తగిన సీటింగ్ అరేంజ్మెంట్లు చేపట్టాలని ఆదేశించారు. దీంతోపాటు వీఐపీలు, ప్రెస్ వాళ్లకు లంచ్ కోసం చేపట్టిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతు భరోసాపై ప్రజా సేకరణ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరుకానున్నారని తెలిపారు. రైతులు, రైతు ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు ఇబ్బందులు పడకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి లోటుపాట్లు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) లక్ష్మీ కిరణ్, ఆర్డిఓ కే.మహేశ్వర్, ఏడిప రణధీర్ రెడ్డి, కరీంనగర్ రూరల్ తహసిల్దార్ నవీన్ కుమార్, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మల్యాలలో మొహరం వేడుకలు

**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండల కేంద్రంలో గురువారం మొహరం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు అంగడి బజార్ వద్ద నెలకొల్పిన పీర్ల వద్దకు వెళ్ళి తమ మొక్కులను చెల్లించుకున్నారు. అంతేకాకుండా సాయంత్రం గ్రామంలో పీరీల ఊరేగింపుతో పాటు పెద్ద పులల వేషధారణలతో సందడి నెలకొంది. కాగా వర్షం కారణంగా పీరీలను దర్శించుకోవడం కోసం వచ్చిన జనం అవస్థలు పడ్డారు.



- వర్షం వస్తే... అంతే సంగతి - మరో భవనంలోకి మార్చాలంటున్న విద్యార్థులు

## శిథిలావస్థలో ఎస్సీ సాంఘిక సంక్షేమ వసతిగృహాం



**చందుర్తి, ప్రభాతవార్త:** అద్దె భవనంలో కొనసాగుతున్న చందుర్తి ఎస్సీ సాంఘిక సంక్షేమ వసతి గృహం శిథిలావస్థకు చేరడంతో వసతి గృహ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత 20 సంవత్సరాల నుంచి వసతి గృహం ఒకే భవనంలో కొనసాగుతుంది. చాలా సంవత్సరాల క్రితం డంక్ సున్నంతో నిర్మించిన భవనం శిథిలావస్థకు చేరడంతో వర్షం పడ్డప్పుడు ఉరవడంతో విద్యార్థుల ఇబ్బందులు వర్ణణాతీతం. శిథిలావస్థకు చేరిన భవనాన్ని మరో చోటకు తరించాలని అప్పటి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా షెడ్యూల్, కులాల సంక్షేమాధికారిని ఆదేశించడంతో అధికారులు చందుర్తిలో మరో భవనాన్ని అద్దెకు తీసుకొని అందులోకి మార్చాలని వార్డెన్ రవీంద్ర స్వామిని కోరడంతో చాలా రోజుల నుంచి వార్డెన్ రవీంద్ర స్వామి హాస్టల్ భవనం కోసం వెతకగా, సౌకర్యాలతో కూడిన భవనం దొరకలేదు. ఇటీవల వార్డెన్ రవీంద్ర స్వామి మరో అద్దె హాస్టల్ భవనం కోసం వెతికారు. ఇదే గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ మోతే రాములు ఇంటిని హాస్టల్ కోసం ఎంపిక చేశారు. రాములు తన ఇంటిని హాస్టల్‌కు ఇచ్చేందుకు ఒప్పందం చేసుకున్నారు. శిథిలావస్థలో ఉన్న హాస్టల్‌లో వసతులు సరిగ్గా లేకపోవడంతో విద్యార్థులు ఉండటానికి ఇబ్బంది పడుతున్నారు. శిథిలావస్థలో ఉన్న హాస్టల్‌ను చూసి విద్యార్థులు ఉండేందుకు సైతం జంకుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి శిథిలావస్థలో ఉన్న హాస్టల్ భవనాన్ని మరో భవనంలోకి మార్చాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

### మరో భవనంలోకి మార్చడానికి కృషి చేస్తాం

### - వార్డెన్ రవీంద్ర స్వామి



శిథిలావస్థలో ఉన్న చందుర్తి హాస్టల్‌ను మరో భవనంలోకి మార్చేందుకు ఉన్నతాధికారుల ఆదేశాలతో కొత్త భవనాన్ని చూశామని, అట్టి భవనానికి అగ్రిమెంట్లు కూడా జరిగాయని, ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రాగానే ఆ భవనంలోకి మారుస్తామని అన్నారు. ఇట్టి భవనాన్ని జిల్లా షెడ్యూల్ కులాల అధికారి, డివిజన్ అధికారి భవనాన్ని పరిశీలించి, అగ్రిమెంట్ చేయించారు. పూర్తి ఉత్తర్వులు రాగానే అందులోకి మారుస్తామని అన్నారు.

### శిథిలావస్థ భవనంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం

### - రాజు పదవ తరగతి విద్యార్థి



శిథిలావస్థలో ఉన్న హాస్టల్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వెంటనే మరో భవనంలోకి హాస్టల్‌ను మార్చాలని కోరారు. వర్షం వస్తే ఉరుములు, కిటికీల నుంచి నీళ్లు రావడం జరుగుతుందని అన్నారు. వెంటనే హాస్టల్‌ను తరలించాలని అన్నారు.

## సింగరేణి కార్మికుల రక్షణ చర్యల్లో నిర్లక్ష్యం వహిస్తున్న సింగరేణి యాజమాన్యం

### - రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి కార్మికుల రక్షణలో సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ఆర్జీ 2లో జరిగిన ప్రమాదంలో వెంకటేశ్వర్లు, విద్యా సాగర్ మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. సింగరేణిలో మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. సింగరేణికి ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ కార్మికుల రక్షణలో లేదని, కార్మికుల పని స్థలాల్లో కార్మికులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా సరైన రక్షణ చేపట్టాలని యాజమాన్యానికి సూచి ంచారు. ఇలాంటి ప్రమాదాలు జరగ కుండా సింగరేణి సంస్థ సిఅండ్ఎండి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు.



## ఓసిపి 2 ప్రమాద బాధిత కుటుంబాలను సింగరేణి ఆదుకోవాలి

### - రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఓసిపి 2 ప్రమాద బాధిత కుటుంబాలను సింగరేణి ఆదుకోవాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, మినిమం వేజెస్ బోర్డు చైర్మన్, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్



దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. ఓసిపి 2 ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల మృతదేహాలను సింగరేణి ఏరియా ఆసుపత్రిలో వారు గురువారం సందర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, ఓదార్చారు. సింగరేణి బొగ్గు గని కార్మికులు బార్డర్‌లో దేశ సైనికుల వలేనని అన్నారు. సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. మృతుల కుటుంబాలకు వెంటనే సింగరేణి యాజమాన్యం న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహాంకాళి స్వామి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్, కార్పొరేటర్లు పెద్దెల్లి ప్రకాష్‌తోపాటు తదితరులున్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త.

ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపురం గ్రామ ప్రాథమిక పాఠశాలలో దీర్ఘకాలికంగా పని చేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్రం సందీప రెడ్డి శాలువాతో సన్మానించి, సత్కరించారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు కే.శ్రీనివాస్, టి.రామలింగారెడ్డి, డి.శ్రీనివాస్‌ల సేవలను సందీప్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్ద లింగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తిరుపతి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కావ్య, మాజీ సర్పంచ్ జితేందర్ గౌడ్, మాజీ ఎస్ఎంసి చైర్మన్ గన్నారం నరసయ్య, పసుల వెంకటి, ఉపాధ్యాయులు లలిత, అంగన్‌వాడీ టీచర్, ఆయా తదితరులున్నారు.



## ఘనంగా రుణమాఫీ సంబరాల వేడుకలు

బీర్‌పూర్, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఘనంగా రుణమాఫీ సంబరాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రుణమాఫీ 1 లక్ష మొదటి దఫా ప్రకటించడం పట్ల మండలంలోని అన్ని గ్రామాల రైతులు గురువారం వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించిన సంబరాల్లో



పాల్గొన్నారు. మండల రైతుల తరపున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీర్‌పూర్ మండల సింగిల్ విండో అధ్యక్షులు రాంచందర్‌రావు, కొల్వాయి సింగిల్ విండో అధ్యక్షుడు నవీన్‌రావు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బల్మూరి లక్ష్మణ్‌రావు, మాజీ సర్పంచ్ గుడిసె జితేందర్‌యాదవ్, మాజీ ఎంపిటిసిలు ఆడెపు మల్లేశ్వరితిరుపతి, రంగు లక్ష్మణ్, మండల రైతులు అధికారులు కెడిసిసి మేనేజర్ హరిప్రసాద్, సిఈఛ తిరుపతి, రాజు వ్యవసాయ అధికారులు ఎవో అనూష, ఎఇవో సందీప్, శిరీష, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రైతు రుణమాఫీపై సంబరాలు

కొడిమ్యాల, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చిన రైతులకు రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించిన



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కొడిమ్యాల మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు రైతులు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలువేరి నారాయణగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పిడుగు ప్రభాకర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి పార్లపల్లి ప్రసాద్, మాజీ ఎంపిటిసిలు ఊట్కూరి మల్లారెడ్డి, డబ్బు జగన్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ చిర ప్రవీణ్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు ముత్యం రెడ్డి, మల్లేశం సునీల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, శంకర్, సురుగు శ్రీనివాస్, రవి, రాయమల్లు, పరుశురాములు, శంకర్ రమేష్, రామస్వామి, తిరుపతిరెడ్డి, ఎల్లయ్య, ప్రశాంత్‌రెడ్డి, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## గట్టు యాదవ్ కు అండగా ఉంటానన్న ఎమ్మెల్యే విజ్జన్న

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం హరిపురం గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దెల గట్టు యాదవ్ తండ్రి మద్దెల గట్టయ్య బుధవారం రాత్రి సుమారు 11 గంటలకు హైదరాబాద్ నిమ్స్ హస్పటల్ లో చికిత్స పొందుతూ మరణించారు. వారి స్వగ్రామానికి తీసుకురాగా విషయం తెలుసుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు ఉదయం హుటాహుటినా హరిపురం వచ్చి గట్టయ్యకు నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి మద్దెల గట్టు యాదవ్ కు ఈ అన్న నీకు అండగా ఉంటాడని తెలిపారు. ఎమ్మెల్యే వెంట సుల్తానాబాద్ మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, ఎడవల్లి విజయ పాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ పై రైతన్నల సంబరాలు... పాలాభిషేకాలు

ఓదెల, ప్రభాత వార్త:

రుణమాఫీ పై రైతులకు ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకున్నదని రైతులు పేర్కొన్నారు. ఓదెల మండల కేంద్రంలో రైతు వేదిక భవనంలో రైతులకు రుణమాఫీ చేయడం పై హర్షం వ్యక్తం చేసి రైతులు రైతు వేదికలో సంబరాలు జరుపుకున్నారు. అలాగే సిఎం రేవంత్



మాట్లాడిన స్పీచ్ ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విన్నారు. అలాగే హరిపురం గ్రామంలోని వ్యవసాయ పొలంలో నేడు లక్ష రూపాయల వరకు ప్రజా కాంగ్రెస్‌ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడం పై రైతులు హర్షం వ్యక్తం చేస్తూ సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఎంపి గడ్డం వంశీకృష్ణ, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అలాగే కనగర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులతో కలిసి సిఎం రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే విజయ రమణ రావులకు పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.... ఆగస్టు 15 లోగా రైతులకు సంబంధించిన రెండు లక్షల రుణమాఫీని చేసి చూపుతామని సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు మొదటి విడతలో లక్ష రూపాయల లోపు రుణాలను మాఫీ చేయడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మొదటి నుండి పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ పథకం వల్ల ప్రతిపక్షాలకు మాట రావడం లేదని ఆయన ఆరోపించారు. భారీ వర్షం సైతం లెక్కచేయకుండా రైతులు గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే విజయ రమణ రావుకు రైతులందరం గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, ఏవో రాంబాబు, ఏఎంసి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, మాజీ వైస్ ఎంపిపి పిట్టల రవి కుమార్, రైతులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, ఎడవెల్లి విజయపాల్ రెడ్డి, చింతిరెడ్డి విజేందర్ రెడ్డి, కోట సత్యనారాయణ రెడ్డి, చొప్పరి రాజయ్య, పుప్పాల శంకర్, పదాల రాజు, కాసారపు శ్రీనివాస్, అమ్ముల బిక్షపతి, గుండేటి అశోక్, గుండేటి సదయ్య, గాజుల ఉపేందర్, బండి ప్రభాకర్, గుండేటి వీరయ్య, ఈద కొమురయ్య, ఆటపల్లి శంకరయ్య, బొమ్మ ఐలయ్య, ఈద ఓదెలు, ఏఈవో లు తదితరులు పాల్గొన్నారు.

## రుణ మాఫీపై రైతుల హర్షం

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణ మాఫీ చేయడంపై తంగళ్ళపల్లి మండలం రామన్నపల్లె గ్రామంలో కాంగ్రెస్ నేత మందాటి తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిసేకం చేసి, స్వీట్లు పంపిణీ చేసి, సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ అన్నదాతలను ఆదుకునేందుకు రుణ మాఫీ చేసిన సిఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆత్మకూరు నాగరాజు, బూత్ అధ్యక్షులు గాదం తిరుపతి, ఆత్మకూరు సంపత్, కావాటి రాజయ్య, పన్యాల బాపురెడ్డి, మందాటి రమేష్, గుండి అనిల్ తదితరులున్నారు.



## రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం

### -- డిసిసి ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య

పాలకుర్తి, ప్రభాత వార్త:

రుణమాఫీ పై రైతులకు ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకున్నదని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, బసంత్ నగర్ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మిక నాయకుడు సూర సమ్మయ్య పేర్కొన్నారు. ఆగస్టు 15 లోగా రైతులకు సంబంధించిన రెండు లక్షల రుణమాఫీని చేసి చూపుతామని సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు మొదటి విడతలో లక్ష రూపాయల లోపు రుణాలను మాఫీ చేయడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేశారు. రుణమాఫీ సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో బసంత్ నగర్ టోల్ గేట్ వద్ద ఏర్పాటు చేసిన సంబరాల్లో ఆయన ప్రసంగించారు. ముందుగా రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఆ తర్వాత బైక్ లపై ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం మొదటి నుండి పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ పథకం వల్ల ప్రతిపక్షాలకు మాట రావడం లేదని ఆయన ఆరోపించారు. రుణమాఫీ ప్రకటనతో మిగతా గ్యారంటీలు కూడా త్వరలో అమలు అవుతాయని భరోసా ప్రస్తుతం అందరిలో వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అరకాల సతీస్, స్థానిక కాంగ్రెస్ నాయకులు గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూతగడ్డల రమేష్ ముదిరాజ్, కాల్వ అంజయ్య యాదవ్, సూర సంతోష్, తువ్వ సతీష్, ఎండి. ఇబ్రహీం, బదావత్ శంకర్ తో పాటు పలు గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.



## రైతు వేదికలో ఎమ్మెల్యే సంబరాలు

పాలకుర్తి, ప్రభాత వార్త:

రుణమాఫీ సంబరాల్లో రామగుండం శాసనసభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్ ఠాగూర్ గురువారం పాల్గొన్నారు. పాలకుర్తి రైతు వేదికలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి సిఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ వీక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని, ఎన్నికల సందర్భంగా 2 లక్షల రుణమాఫీ హామీని ఇవ్వడం జరిగిందని, ఇందులో భాగంగానే మొదటి విడత డబ్బులు లక్ష రూపాయల రైతుల ఖాతాల్లో గురువారం పడ్డాయని ఆయన అన్నారు. మిగతా డబ్బులు కూడా త్వరలోనే రైతుల ఖాతాల్లో జమ అవుతాయని ఆయన పేర్కొన్నారు. తమది మాట తప్పని, మడమ తిప్పని ప్రభుత్వం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మొదటి విడతలో భాగంగా గురువారం 1260 మంది ఖాతాల్లో డబ్బులు జమయ్యాయని, ఇందులో ఎలకలపల్లి నుండి 224 మందికి, కన్నాల నుండి 394, పాలకుర్తి నుండి 108, రానాపూర్ నుండి 166, గుడిపల్లి నుండి 10, పుట్నూర్ నుండి 51, ఈసాల తక్కలపల్లి నుండి 81, జయ్యారం నుండి 24, కుక్కలగూడూరు నుండి 192 మంది, వేములూరు నుండి 10 రైతుల ఖాతాల్లో మొదటి విడత డబ్బులు జమ అయ్యాయి. ఈ కార్యక్రమంలో కన్నాల సింగిల్ విండో చైర్మన్ కేశోరం సిమెంట్ కంపెనీ గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాత రవీందర్, మాజీ ఎంపిపి రమేష్, ఎంపిడివో శశికళ, తహాశీల్దార్ జ్యోతి, మండల పరిషత్ పంచాయతీ అధికారి షబ్బీర్ పాషా, పలు గ్రామాలకు చెందిన రైతులు, వ్యవసాయ అధికారులు శశిధర్, యోజన, సుష్మ తదితరులు పాల్గొన్నారు.



## రుణమాఫీ అమలు పట్ల సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం కొదురుపాక రైతు వేదికలో గురువారం రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయడంతో రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక రైతు వేదిక వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, రైతులు రుణమాఫీ చేసినందుకు సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అంతకు ముందు టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అంతకు ముందు రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.... ఆగస్టు 15 లోగా రైతులకు సంబంధించిన రెండు లక్షల రుణమాఫీని చేసి చూపుతామని ఇచ్చిన మాట మేరకు మొదటి విడతలో లక్ష రూపాయల లోపు రుణాలను మాఫీ చేయడం జరిగిందని, ప్రభుత్వం మొదటి నుండి పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. ఆగస్టు 15 లోపు పూర్తి రుణమాఫీ చేసి తీరుతామని పేర్కొన్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ... ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారమే రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేశారని, మిగతాది ఆగస్టు 15లోపు చేసి తీరుతారని అన్నారు. ఈ సందర్భంగా సోనియా గాంధీకి, రేవంత్ రెడ్డికి, మంత్రులకు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, బ్యాంక్ మేనేజర్లు, రైతులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రైతును రాజు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

### - మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో రుణ మాఫీపై సంబురాలు

### - హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలి

### - కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

రైతును రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ అన్నారు. తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టోనీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు రైతులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి, బాణ సంచాలు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ మాట్లాడుతూ రైతును రాజును చేయడమే



కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం 2లక్షల రుణ మాఫీ చేసి తీరుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, పుర్మాని రాంలింగారెడ్డి, బైరినేని రాము, మచ్చ శ్రీనివాస్, నేరెళ్ల నరసింగం, సత్తు శ్రీనివాస్, మోర లక్ష్మి రాజం, జూపల్లి రాజేశ్వర రావు, పొన్నం లక్ష్మణ్, గుగ్గిళ్ల శ్రీకాంత్, కటకం రాజు, పెద్దూరు తిరుపతి, మోర రాజు, మునిగల రాజు, ఆసరి బాలరాజు యాదవ్, మందాటి తిరుపతి యాదవ్, చెన్నమనేని ప్రశాంత్, జలంధర్ రెడ్డి, ఎగుర్ల ప్రశాంత్, భరత్, చోటు, ఆరెపల్లి బాలు, అంకారపు మహేష్, పరశురాములు, సుద్దాల శ్రీనివాస్, హమీద్, మహిళ నాయకులు హారిక రెడ్డి, లింగం రాణి, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులున్నారు.

## రుణ మాఫీపై కాంగ్రెస్ నేతల సంబురాలు

### - గండ్ల పోచమ్మ ఆలయంలో మొక్కులు సమర్పించిన కాంగ్రెస్ నాయకులు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విధంగా రైతు రుణ మాఫీ చేయడంపై తంగళ్ళపల్లి మండలం లక్ష్మిపూర్ గ్రామంలో గండ్ల పోచమ్మ ఆలయంలో కాంగ్రెస్ నాయకులు మిరాల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు, రైతులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం, రైతులు సుబిక్షంగా ఉండాలని అమ్మవారికి మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులున్నారు.



## రుణ మాఫీపై రైతు వేదికల్లో కాంగ్రెస్ నాయకుల, రైతు సంబురాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త.

ఇల్లంతకుంట మండలంలోని రైతు వేదికల్లో రైతులు, కాంగ్రెస్ నాయకులు రైతు రుణ మాఫీపై గురువారం సంబురాలు చేసుకున్నారు. మండలంలోని వ్యవసాయ క్లస్టర్లైన ఇల్లంతకుంట, దాచారం, పెద్ద లింగాపురం, పొత్తూరు, వల్లంపట్ల, గాలిపల్లి, రేపాక రైతు వేదికల్లో రైతులు, కాంగ్రెస్ నాయకులు రుణ మాఫీపై ఆనందోత్సాహాల మధ్య సంబురాలు జరుపుకున్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో రైతు వేదికలో మండల ప్రత్యేక అధికారి బుద్ధ నాయుడు, ఎంపిడిఓ శ్రీనివాస మూర్తి, తహశీల్దార్ జావేద్ అహ్మద్, మండల వ్యవసాయాధికారి సురేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాఘవ రెడ్డి,



రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ తిలకించారు. రేపాక రైతు వేదికలో క్లస్టర్ గ్రామాలైన వెంకట్రావ్‌పల్లె, సోమవారంపేట, రేపాక, ఆరేపల్లి రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి, రుణ మాఫీ ప్రకటనపై స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల పరిషత్ మాజీ ఎంపిపి వెంకట రమణా రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా జవారిపేట గ్రామంలో మండల కాంగ్రెస్ ఫిషరీస్ అధ్యక్షుడు జెట్టి మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షులు కె.స్వామి, కాంగ్రెస్ కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలలో సిఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేసి, రుణ మాఫీపై సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పసుల వెంకటి, అనంత గిరి వినయ్ కుమార్, క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# భయబ్రాంతులకు గురి చేసి తప్పించుకోవడానికే అఖిల్ ఆత్మహత్యాయత్నం

### - చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన తోట అఖిల్ పోలీసులను భయబ్రాంతులకు గురి చేసేందుకే ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టినట్టు చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం చందుర్తి సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అఖిల్ అనే వ్యక్తి వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 31వ తేదీ 2024 సంవత్సరంలో గంజాయితో పట్టుబడగా, అఖిల్‌ని విచారించగా, అమీర్, కాల్వ వెంకటేష్, పండుగ అభి, రవిల వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేశామని తెలిపారని అన్నారు. ఆ నలుగురిని విచారించగా, వారందరికీ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన తోట అఖిల్ గంజాయిని సప్లై చేసేవడాని తెలిసింది. దీంతో అఖిల్‌ను బుధవారం చందుర్తి పోలీస్ స్టేషన్‌కు పిలిపించగా, తదుపరి వేములవాడ రూరల్ పోలీసు వారికి అప్పగించిన అనంతరం వారు తీసుకు పోయే క్రమంలో అప్పటికీ తన అన్న రాకేష్ ద్వారా ఒక పథకం ప్రకారం భయబ్రాంతులు గురి చేయాలనే దురాలోచనతో బ్లేడ్ తెప్పించుకొని తన శరీరంపైన గాయాలు ఏర్పరుచుకునే క్రమంలో సిబ్బంది వెంటనే ఆపి అతనిని చికిత్స జరిపి ంచారు. అనంతరం అఖిల్‌ను వేమువాడ రూరల్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అరెస్ట్ చేసి కోర్టు నందు ప్రవేశ పెట్టారని అన్నారు. ఈ సంఘటన కేవలం అరెస్ట్‌ను తప్పించుకోవడానికి ఆడిన పథకం అన్నారు. చట్ట ప్రకారం చేయాల్సిన విధులలో పోలీసు విధులకు ఆటంకం కలిగిస్తే ఊరుకునేది లేదని, అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అఖిల్ గంజాయికి, మద్యానికి బానిసై జల్సాలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ అరెస్ట్ చేసే సమయంలో పోలీసుల విధులకు ఆటంకం కల్పించడంతో కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు.




## చందుర్తిలో రుణ మాఫీ సంబురాలు

చందుర్తి, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు గురువారం లక్ష రూపాయల రుణ మాఫీ ప్రకటించగా, చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులు పేల్చి సంబురాలు జరిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాయంత్రం నాలుగు గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రుణ మాఫీని ప్రకటించగా, చందుర్తి రైతు వేదికలో వ్యవసాయ అధికారి దుర్గ రాజు, మండల తహశీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని రైతులు వీక్షించారు. కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, మాజీ జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్, నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, బొజ్జ మల్లేశం, పులి సత్యం గౌడ్, గొట్టె ప్రభాకర్, దారం చంద్రం, ముస్కు పద్మ మల్లారెడ్డి, తిప్పని శ్రీనివాస్, మ్యాకల పర్శ రాములు, దూది శ్రీనివాస్ రెడ్డి, ధర్మపురి శ్రీనివాస్, న్యాత నవీన్, బాణాల రవీందర్ రెడ్డి, పుల్కం మోహన్, దాసు, వట్టిమల రవితోపాటు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు. అనంతరం చందుర్తి బస్టాండ్‌లో టపాసులు పేల్చి సంబురాలు జరిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.





## ముగిసిన అఖండ భజన కార్యక్రమం

చందుర్తి, ప్రభాతవార్త.

ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని చందుర్తి మండల కేంద్రంలోని శ్రీ మహాలక్ష్మి ఆలయంలో బుధవారం ఉదయం ప్రారంభమైన అఖండ భజన కార్యక్రమం గురువారం ఉదయంతో ముగిసింది. సాదు సజ్జన భజన మండలి ఆధ్వర్యంలో అఖండ భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండాలని ప్రజలందరూ సుఖ సంతోషంగా ఉండాలని ఈ భజన కార్యక్రమాలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడి పంటలు పండాలని ప్రజలందరూ సుఖ సంతోషంగా ఉండాలని, ఈ భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, బాసెట్టి భాస్కర్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి సాదు సజ్జన భజన మండలి ఆధ్వర్యంలో 24గంటలు తొలి ఏకాదశి రోజున భజన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## చందుర్తిలో మొహర్రం వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల కేంద్రంలో మొహర్రం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు పులి వేషాధారణతో ఆకట్టుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి సత్యం గౌడ్, తిరుపతి తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.



## పేదలకు అండగా గామా చారిటబుల్ ట్రస్ట్ సేవలు

### - పేద కుటుంబాలకు నిత్యవసర సరుకుల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త.

పేదలకు అండగా నిలుస్తూ గామా చారిటబుల్ ట్రస్ట్ సేవలను అందిస్తుందని ట్రస్ట్ ముత్తారం మండల కో ఆర్డినేటర్ ఏకు సతీష్ అన్నారు. ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో గామా చారిటబుల్ ట్రస్ట్ మంథని ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులను గురువారం ట్రస్ట్ సభ్యులు మాజీ ఎంపిటిసిలు అల్లం తిరుపతి, బండారి సుధాకర్, మాజీ సర్పంచ్ జక్కుల సదయ్య, ఎస్సీ సెల్ డివిజన్ సెక్రటరీ మాట్ల రవి, పాస్టర్ ఏకు శామ్యూల్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఒక్కసారి ఆహార భృతిలో భాగంగా 500 రూపాయల రుసు చెల్లించి కెవైసి చేసుకున్న వారికి 9 నెలల పాటు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని, అదేవిధంగా జీవన భృతిలో భాగంగా 2వేల రూపాయలతో కెవైసి చేయించుకున్న వారికి ప్రతి నెల ట్రస్ట్ ద్వారా 9 నెలల పాటు 1000 రూపాయల నిత్యవసర సరుకులు అందజేయడం జరుగుతుందని, అదేవిధంగా ఉద్యోగ భద్రతలో భాగంగా యువతీ యువకులకు ట్రస్ట్ ద్వారా పని కల్పించేందుకు అవకాశం ఉందని తెలిపారు. మరిన్ని వివరాలకు జిల్లా కో ఆర్డినేటర్ కె.సరోజనను 9398371025, మండల కో ఆర్డినేటర్ ఈ.సతీష్‌ను 9177170102 నెంబర్ల ద్వారా సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రొడ్డ రమేష్, మడిపెల్లి దేవేందర్, మంథని సారయ్య, మంథని వంశీ, పంగ యశోద, కోలుగూరి దుర్గయ్య



## నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

### - సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి

### - సరైన పత్రాలు లేని 15 ద్విచక్ర వాహనాల సీజ్

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్



పరిధిలోని వడ్డెర, దొమ్మరి వాడలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో తనిఖీలు నిర్వహించి, ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేని, సరైన నెంబర్ ప్లేట్స్ లేని 15 ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగింది. అనంతరం డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల రక్షణ గురించి, ప్రజలలో భద్రతా భావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొనే అవకాశం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంతో జరుగుతుందని తెలిపారు. ఎవరైనా కొత్త వ్యక్తులు గానీ, నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, నేర రహిత గ్రామాలుగాచేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ మొగిలి, ఎస్ఐలు సుధాకర్, శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది, డిస్ట్రిక్ట్ గార్డ్ సిబ్బంది ఉన్నారు.

## రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ఉంటుంది

### - మాట ఇచ్చినం... నిలబెట్టుకున్నాం...

### - రైతు రుణ మాఫీ ఒక చారిత్రాత్మక ఘట్టం

### - రైతు పక్ష పాతి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం

### - డిసిసి ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ

### - ముత్తారం రైతు వేదికలో రుణ మాఫీ సంబురాలు

### - ముఖ్యమంత్రి, మంత్రుల చిత్ర పటాలకు పాలాభిషేకం

ముత్తారం, ప్రభాతవార్త.

రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ఉంటుందని డిసిసి ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. ముత్తారం రైతు వేదికలో రైతు రుణ మాఫీ సంబురాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ చేపట్టి ముఖాముఖీలో కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొని వీక్షించారు. రైతు రుణ మాఫీ పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని చూపామని అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రైతులకు రెండు లక్ష రుణ మాఫీ చేయడం ఒక చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని, రైతులను రాజుగా చేయడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు దాసరి చంద్రమౌళి గౌడ్, మహిళా మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు గోవిందుల పద్మ, మాజీ సర్పంచ్‌లు గోవిందుల ఆనంద్, వేల్పూరి సంపత్ రావు, తూటి రజిత రఫీ, కాంగ్రెస్ నాయకులు దుండె రాజేందర్, చిలువేరి లక్ష్మణ్, లక్కం ప్రభాకర్, వెల్మరెడ్డి సంజీవ రెడ్డి, అనుము సమ్మయ్య, అల్లం రాజేశం, అల్లం దేవేందర్ రెడ్డి తదితరులున్నారు.

